22 . 10. 2025

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 143 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



దీపావళి పండుగను పురస్కరించుకుని జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి గారి నివాసంలో ఆయన్ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**

## పోలీస్ అంటేనే సమాజానికి
# ఒక నమ్మకం, భరోసా

- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి



*పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు.*

**హైదరాబాద్, అక్టోబర్21( వెలుతురు):** విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు



పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధి




నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటి స్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన

### విధి నిర్వహణలో ఎందరో పోలీసుల ప్రాణార్పణం

### మరులను సంస్మరించుకోవడం మన విధి

### అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ




## ఆపరేషన్ సిందూర్‌కు
# శ్రీరాముడే స్ఫూర్తి

- ఆయోధ్యలో రామాలయం తరవాత రెండో దీపావళి
- ప్రజలకు దీపావళి శుభాకాంక్షల్లో మోడీ ప్రస్తావన



## తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

**ఎన్నుకున్న జపాన్ పార్లమెంట్**

**టోక్యో,అక్టోబర్21( వెలుతురు):** జపాన్ తొలి మహిళా ప్రధానిగా అతివాద నేతగా పేరున్న సనే తకైచి ఎన్నికయ్యారు. జపాన్ పార్లమెంట్ మంగళవారం దేశంలోని తొలి మహిళా



## ఆరోగ్య రంగంలో
# హుస్నాబాద్ అభివృద్ధి

- ఆసుపత్రి నిర్మాణం తరవాత పూర్తిస్థాయి స్టాఫ్
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,అక్టోబర్21( వెలుతురు):** హుస్నాబాద్‌ను ఆరోగ్యరంగంలో నెంబర్ వన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఎనిమిది మంది వైద్యులు పనిచేస్తున్నారని, కొత్త భవనం పూర్తి కాగానే 38 మంది డాక్టర్లు విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రభుత్వ



## బిజెపి అభ్యర్థి
# లంకల దీపక్ రెడ్డి నామినేషన్

- కిషన్ రెడ్డి, రామచంద్రరావుతో కలసి వచ్చిన దీపక్
- ముగిసిన నామినేషన్ల పర్వం

**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్

## పత్తి కొనుగోళ్లను
# ప్రారంభించిన పొంగులేటి



*పత్తి రైతులను ఆదుకునేందుకు పటిష్ట కార్యాచరణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి*

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

- దీపక్ రెడ్డికి మద్దతుగా కేంద్రమంత్రుల ప్రచారం
- జూబ్లీహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అన్న బండి సంజయ్



# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

- దానం నాగేందర్ స్టార్ కాంపెయినర్ ఎలా
- ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్
- ప్రభుత్వ వైద్యానికి సుస్తీ పట్టిందని విమర్శ



**హైదరాబాద్,అక్టోబర్ 21(వెలుతురు):** పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని

## ప్రమోద్ కుటుంబానికి
# అండగా ఉంటాం

**బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ**

**అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం**

**రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ**

**ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ**

**నిజామాబాద్,అక్టోబర్21( వెలుతురు):** ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ



చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్



# లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం

- ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య
- నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- భీమవర్ డిఎస్పీపై డిప్యూటి సిఎం ఆరాలో తప్పలేదని వ్యాఖ్య

**అమరావతి,అక్టోబర్21( వెలుతురు):** కందుకూరులో లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం అని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాం అని తెలిపారు. ఆర్థిక లావాదేవీల వల్లే లక్ష్మీ నాయుడి హత్య జరిగిందని, నిందితుడికి బెయిల్ రాకుండా శిక్షపడేలా చేస్తాం అని చెప్పారు. 'కందుకూరులో లక్ష్మీ నాయుడు హత్య బాధాకరం.

## ప్రజల రక్షణ కోసం
# ముందుండేది పోలీసులే

- విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం
- సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
- పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి



**అమరావతి,అక్టోబర్21( వెలుతురు):** ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు



## ఆరోగ్య రంగంలో హుస్నాబాద్ అభివృద్ధి

ఆసుపత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న 250 పడకల ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సుమారు 82 కోట్ల రూపాయల వ్యయంతో ఆధునాతన సదుపాయాలతో కూడిన 250 పడకల హాస్పటల్ నిర్మాణం జరుగుతోంది. హుస్నాబాద్‌లో నర్సింగ్ కాలేజీ స్థాపనకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మహాసముద్రం గండి పనులు టూరిజం అభివృద్ధి కోసం వేగంగా కొనసాగుతున్నాయి. గౌరవెల్లి కాలువల పనులకు భూసేకరణ జరుగుతోంది. రైతులు అందరూ సహకరించాలని కోరుతున్నాను అని తెలిపారు. ఇక మహిళా సంఘాల అభ్యున్నతికి పొన్నం సత్తయ్య ట్రస్టు ద్వారా 13 రకాల వస్తువులతో కూడిన స్టీల్ పాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. 'ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, ప్రాజెక్టులు, ఇన్ఫ్రాస్ట్రక్చర్.. అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం' అని మంత్రి స్పష్టం చేశారు.

## బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నామినేషన్

జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్‌ఆర్‌ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరపున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

## తొలి మహిళా ప్రధానిగా సనే తకైచి

ప్రధానమంత్రిగా సనే తకైచికి ఎన్నుకుంది. పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో జపాన్ ప్రధానిగా ఉన్న షిగెరు ఇషిబా ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలిగా సనై తకైచి ఎన్నికయ్యారు. ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికల్లో పార్లమెంటు ఎగువ సభలో అధికార పార్టీ మెజార్టీని సాధించలేకపోయింది. దీనికి ముందు దిగువ సభలో కూడా మెజార్టీ కోల్పోయింది. దీంతో ఇషిబాపై ఒత్తిడి పెరగ్గా.. ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఈక్రమంలోనే శనివారం పార్టీలో ఎన్నికలు జరగ్గా.. మాజీ ప్రధాని కుమారుడు షింజిరో కోయిజుమితో పాటు మరో ముగ్గురు అభ్యర్థులను ఓడించి తకైచి విజయం సాధించారు. పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో లిబరల్ డెమోక్రటిక్ పార్టీ– జపాన్ ఇన్నోవేషన్ పార్టీ కూటమితో.. తకైచికి భారీ మద్దతు లభించింది. దీంతో జపాన్‌కు తొలి మహిళా ప్రధానిగా తకైచి అరుదైన ఘనత సాధించారు. 64 ఏళ్ల తకైచి 1993లో స్వస్థలమైన నారా నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. ఎల్‌డీపీలో ఆర్థిక భద్రత, అంతర్గత వ్యవహారాలు, లింగ సమానత్వ మంత్రితో సహా పలు కీలక పదవుల్లో పనిచేశారు. జపాన్ తొలి మహిళా ప్రధాని ఎన్నికైన సానే తకైచికి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. భారత్–జపాన్‌ల ప్రత్యేక వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తకైచితో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల విషయంలో ఇరుదేశాల బంధాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు.

## వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

**హైదరాబాద్,అక్టోబర్21( వెలుతురు):**

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

## లక్ష్మీ నాయుడి హత్య బాధాకరం

సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి నారాయణతో కలిసి తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని పరామర్శించాము. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూడా ఉన్నారు. కుటుంబ నేపథ్యం అంతా చూశాం. హత్య కేవలం ఆర్థిక లావాదేవీల కారణంగానే జరిగింది. మంచి స్నేహితులుగా ఉండి వ్యాపారం చేసుకున్నారు. చిన్న ఆర్థిక లావాదేవీలతో వీరి మధ్య విభేదాలు వచ్చాయి. విభేదాలు హత్యకు దారి తీసింది. కార్ దాడితో ఇంత దారుణంగా హత్య చేసే పరిస్థితి రాకూడదు. నిందితుడికి శిక్ష పడాలని లక్ష్మీ నాయుడు భార్య కోరారు. నిందితుడికి బెయిల్ రాకుండా శిక్ష పడేలా చూస్తాం. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాం' అని హోంమంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పులేదు అని, తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముందని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ గారు డిఎస్పీపై నివేదిక కోరవచ్చు, అందులో తప్పేంటి. భీమవరం డిఎస్పీ వ్యవహార శైలికి సంబంధించి నివేదిక హోంశాఖ దగ్గర ఉంది. డిప్యూటీ సీఎంగా పవన్.. డీజీపీని నివేదిక అడగడంలో ఎలాంటి తప్పు లేదు. తనకు వచ్చిన సమాచారాన్ని పవన్ వెల్లడించడంలో తప్పేముంది. కూటమి ప్రభుత్వంలో శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తున్నాం. మాకు మాకు ఎలాంటి ఇగోలు లేవు. డీఎస్పీ జయసూర్యకు సంబంధించిన నివేదిక మా వద్ద ఉంది. తగిన చర్యలు తీసుకుంటాం' అని హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు.

## నేడు సదర్ ఉత్సవ వేడుకలు

**- నారాయణగూడ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్అక్టోబర్21( వెలుతురు):**

వాహనదారులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచన చేశారు. సదర్ ఉత్సవ మేళా సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. నారాయణగూడలోని వైఎంసిఎ దగ్గర బుధవారం రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజామున 4 గంటల వరకు సదర్ ఉత్సవ మేళా జరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ అమల్లో ఉంటాయని వెల్లడించారు. రామ్‌కోటి, లింగంపల్లి, నారాయణగూడ, బర్కత్‌పురా, విజయనగరం, హిమాయత్‌నగర్ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తాత్కాలికంగా మళ్లింపులు చేపట్టనున్నట్లు తెలిపారు. సదర్ మేళాకు వచ్చే వారు తమ వాహనాలను కేశవ మెమోరియల్ కళాశాల మైదానంలో పార్క్ చేయాలని పోలీసులు సూచించారు. వాహనదారులు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలి– ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పత్తి కొనుగోళ్లను ప్రారంభించిన పొంగులేటి







**ఖమ్మం, వెలుతురు అక్టోబర్ 21:**

పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రివర్యులు, తిరుమలాయపాలెం మండలం గోల్ తండ గ్రామంలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ 2025లో మొట్టమొదటి సిసిఐ కేంద్రం పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత సీజన్ లో అతి భారీ వర్షాలు పడిన కారణంగా రైతులకు దిగుబడి తగ్గిపోయిందని అన్నారు. పత్తి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. రైతులకు పత్తి పై మద్దతు ధర గిట్టుబాటు అవడం లేదని, దీనిపై పత్తి పంట మద్దతు ధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తికి మద్దతు ధర పెంచే విషయం చర్చను లేవదీసి, పత్తి మద్దతు ధర పెంపుకు కృషి చేస్తామని అన్నారు. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమిటి ఏర్పాటు చేశామని అన్నారు. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే స్థానిక కమిటీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. రైతుల పొలాల వద్ద తేమ శాతం పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి వ్యవసాయ అధికారులకు సూచించారు. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బి. రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి

**న్యూఢిల్లీ,అక్టోబర్21( వెలుతురు):**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్ కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఇది ఒక గొప్ప విజయం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు. ఇక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.

# గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చా÷–లకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బస్తీ దవాఖానాలను నిర్లక్ష్యం చేసి, ప్రజారోగ్యాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని విమర్శించారు. నాలుగు ఐదు నెలలుగా బస్తీ దవాఖానాలో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని చెప్పారు. బస్తీ దవాఖానల్లో మందు గోళీలు కూడా అందుబాటులో లేవన్నారు. ప్రజారోగ్యం అంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం శ్రద్ధ ఉన్నదో దీనితో అర్థమవుతుందన్నారు.

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే



అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సిఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హేళన చేసిన వాళ్లే భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుటున్నారు

**లక్షలాది మంది అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది**

**ప్రపంచానికి భాగ్యలక్ష్మీ అమ్మవారి శక్తి చాటిచెప్పే అవకాశం రావడం నా అదృష్టం**

**బీజేపీ అధికారంలోకి రాగానే గోల్డెన్ టెంపుల్ గా మారుస్తాం**

**ఆర్ఎస్ఎస్ ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు**

**కర్నాటకలో సస్పెండైన అధికారికి ప్రమోషన్ ఇస్తాం**

**ఆర్ఎస్ఎస్ గొప్పతనాన్ని ఇందిరాగాంధీ చాటి చెప్పిన విషయాన్ని కాంగ్రెసోళ్లు మర్చినట్లున్నారు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....**

**పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కేంద్ర మంత్రి**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:** పాతబస్తీలో భాగ్యలక్ష్మీ ఆలయం ఎక్కడుంది? అంటూ హేళన చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఈరోజు కళ్లు తెరిచి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భాగ్యలక్ష్మీ అమ్మవారి శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్నాకే ప్రజాసంగ్రామ యాత్ర విజయవంతమైందని, జీహెచ్ఎంసీ, హుజూరాబాద్, దుబ్బాక ఎన్నికల్లో బీజేపీ గెలిచిందన్నారు. పార్లమెంట్ లో 8 స్థానాలు గెలుచుకోవడమే కాకుండా విజయ పరంపరను కొనసాగిస్తున్నామని చెప్పారు. లక్షలాది మంది అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా మారుస్తామని పునరుద్ఘాటించారు. కర్నాటకలో ఆరెస్సెస్ పథ సంచలన్ లో పాల్గొన్నందుకు ఓ ప్రభుత్వ అధికారిని సస్పెండ్ చేయడంపై తీవ్రంగా స్పందించారు. కర్నాటకలో బీజేపీ అధికారంలోకి రాగానే సదరు అధికారికి రెండున్నరేళ్ల కాలానికి జీతభత్యాలు ఇవ్వడంతోపాటు ప్రమోషన్ ఇస్తామని స్పష్టం చేశారు. దీపావళి పర్వదినం మంగళవారం రోజున సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రకాశ్ రెడ్డి, జె.సంగప్ప, ఉమా మహేందర్ తదితరులతో కలిసి పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సంజయ్ కు ఘన స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆయా నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...

దీపావళి పర్వదినం సందర్భంగా పాతబస్తీ భాగ్యలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది.



హిందూ బంధువులందరికీ దీపావళి శుభాకాంక్షలు. అమ్మవారి శక్తి అందరికీ తెలుసు. అమ్మవారి కరుణాకటాక్షం కోసమే అందరం ఇక్కడికి వస్తున్నం. అమ్మవారివల్లే తెలంగాణలో అందరం సుభిక్షంగా ఉన్నాం. నాకైతే కరీంనగర్ లో మహాశక్తి అమ్మవారు, భాగ్యనగర్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీర్వాదం, కరుణాకటాక్షంతోనే ధర్మం కోసం, దేశం కోసం పనిచేస్తున్నా. భాగ్యలక్ష్మీ అమ్మవారిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం, అదృష్టం నాకు దక్కడం చాలా ఆనందంగా ఉంది. నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భాగ్యలక్ష్మీ అమ్మవారి పాదాల సాక్షిగా ప్రజా సంగ్రామ యాత్రను ప్రారంభించినం. ఎండకు, వానకు, చలిని తట్టుకుని ఎన్ని ఆటంకాలు, అడ్డంకులు వచ్చినా పాదయాత్రను విజయవంతం చేసినం. 1600 కి.మీలు పాదయాత్ర చేసిన.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అమ్మవారిని దర్శించుకుని ఎన్నికల్లో పోటీ చేసి హిందూ సంఘటిత శక్తిని చాటినం. అమ్మవారి దయవల్లే 4 నుండి 48 స్థానాలు గెలిచినం. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లోనే అమ్మవారి దర్శనం తరువాతే గెలిచినం. మునుగోడు ఎన్నికల్లో నాటి ప్రభుత్వం అనేక అరాచకాలు గెలిచినా పోరాడి గెలుపు అంచులదాకా వచ్చినం. అమ్మవారి దయతోనే బీజేపీ 8 ఎంపీ స్థానాల్లో గెలిచినం. విజయపరంపరను కొనసాగిస్తున్నాం.

గతంలో భాగ్యలక్ష్మీ అమ్మవారు లేనే లేదు. బండి సంజయ్ కొత్త కొట్లాట పెడుతున్నారని కాంగ్రెస్, బీఆర్ఎసోళ్లు హేళన చేశారు. ఆనాడు హేళన చేసిన వాళ్లే ఇయాళ అమ్మవారి శక్తి తెలుసుకుని దర్శించుకుంటున్నారు. ఆలస్యంగానైనా అమ్మవారి శక్తిని తెలుసుకున్నందుకు అభినందనలు. అమ్మవారి శక్తి తెలుసుకాబట్టే కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా ఎంతో మంది ప్రముఖులు దర్శనం చేసుకున్నారు. అందుకే బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తాం. రాబోయే రోజుల్లో రాబోయేది మోదీ రాజ్యమే.

కర్నాటకలో ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ లో పాల్గొన్న పాపానికి ఒక ప్రభుత్వ అధికారిని సస్పెండ్ చేయడం దుర్మార్గం. తీవ్రంగా ఖండిస్తున్నా. ఆర్ఎస్ఎస్ రాజకీయ పార్టీ కాదు. సాంస్కృతిక, జాతీయవాద సంస్థ. ఆర్ఎస్ఎస్ లాంటి క్రమశిక్షణ, దేశభక్తి కలిగిన గొప్ప సంస్థ అని నాటి ప్రధాని ఇందిరాగాంధీ చెప్పారు.

అంతెందుకు కర్నాటక డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్న శివకుమార్ సైతం అసెంబ్లీ సాక్షిగా ఆర్ఎస్ఎస్ గీతం పాడి గొప్పతనాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ ఉండేది ఇంకా రెండేళ్లే. రెండేళ్ల దాకా సస్పెండైన అధికారి ఆర్ఎస్ఎస్ ద్వారా దేశ సేవ చేయాలని కోరుతున్నా. రెండేళ్ల తరువాత కర్నాటకలో మళ్లీ వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. అధికారంలోకి రాగానే సస్పెండైన అధికారికి రెండున్నరేళ్ల జీతభత్యాలన్నీ ఇవ్వడం తోపాటు ప్రమోషన్ కూడా ఇస్తాం. ఒక్కటి మాత్రం చెబుతున్నా. అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని ఆపలేమన్నది ఎంత సత్యమో, నిషేధం పేరుతో ఆర్ఎస్ఎస్ ను అడ్డుకోలేరనేది కూడా అంతే సత్యం.



పిత్రు వియోగంతో బాధపడుతున్న అందె శ్రీరాములు యాదవ్ ను పరామర్శించన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు. నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు ఆసిఫ్‌పై సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, కొద్ది వారాల్లో ఆయన కోలుకుంటారని తెలిపారు. గత వారం జరిగిన ఈ ఘటనలో రౌడీషీటర్ రియాజ్‌ను నిజామాబాద్ పోలీసులు అక్టోబర్ 17న అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అతను సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాల కారణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ శాఖ, నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఎత్తున దాడులు చేపట్టింది. చివరికి రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ ధైర్యంగా ఎదుర్కొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం రియాజ్‌ను పట్టుకొని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ మరోసారి పోలీసులు పై దాడికి పాల్పడి ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత పోలీస్ శాఖలో ఆసిఫ్ సాహసానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు. తెలంగాణ నుంచి ఇంకా దాదాపు 65 మంది మావోయిస్టులు యాక్టివ్‌గా ఉన్నారు. వారిపై ఉన్న కేసుల విషయంలో సానుభూతితోనే వ్యవహరిస్తాం, ఎలాంటి వేధింపులు ఉండవని డీజీపీ తెలిపారు.

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది. సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



## అబద్దాల ప్రచారంలో ఆరితేరిన బిఆర్ఎస్

**- కేబినేట్‌లో జరగని విషయాలపై దుష్ప్రచారం**

**- దండుపాళ్యం బ్యాచ్ అంటూ విమర్శలా**

**- హరీష్ రావు తీరుపై మండిపడ్డ మంత్రి అడ్లూరి**

**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):** కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ బిఆర్ఎస్ నేత హరీష్ రావుపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు.




ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్ధిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలని, ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలన్నారు. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సంపాదకీయం..

# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !

హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని







తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగిమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడంమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

## డిప్యూటి సిఎం డికెతో కిరణ్ మజుందార్ షా భేటీ

**- మేనల్లుడి వివాహానికి ఆహ్వానం అదచేత**




**బెంగళూరు,అక్టోబర్21( వెలుతురు):**
భారత సిలికాన్ వ్యాలీగా అభివర్ణించే బెంగళూరులో రోడ్ల దుస్థితిపై పారిశ్రామికవేత్తల విమర్శలు, నేతల వ్యంగ్యాస్త్రాలతో ఇటీవల కర్ణాటకలో రాజకీయ దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ వివాదం కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా మంగళవారం భేటీ అయ్యారు. ఉదయం డిప్యూటీ సీఎం నివాసానికి వచ్చిన కిరణ్ మజుందార్ షా.. తన మేనల్లుడి వివాహానికి డీకేను ఆహ్వానించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి ఆయనను కూడా పెళ్లికి ఆహ్వానించినట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్‌తో భేటీ అనంతరం కిరణ్ మజుందార్ షా మీడియాతో మాట్లాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికి ఈ సమావేశం గురించి డీకే తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. బెంగళూరు పురోగతి, సృజనాత్మక, రాష్ట్ర అభివృద్ధి మార్గాలపై ఆమెతో చర్చించి నట్లు డీకే వెల్లడించారు. గత కొంతకాలంగా బెంగళూరు రోడ్ల పరిస్థితిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని కిరణ్ మజుందార్ షా ఓ పోస్టులో వెల్లడించారు. ఇది కాస్తా వైరల్‌గా మారింది. దీనిపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వ్యంగ్యంగా బదులిచ్చారు. ఆమె రోడ్లను అభివృద్ధి చేయాలనుకుంటే చేయొచ్చన్నారు. అందుకోసం నిధులు కూడా ఇస్తామన్నారు. వ్యక్తిగత అజెండాతోనే ఆమె ఈ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆమెకు పలువురు పారిశ్రామికవేత్తలు మద్దతుగా నిలిచారు. సమస్యకు పరిష్కారం వెతకడం మాని రాజకీయాలు చేస్తున్నారంటూ హర్ష్ గొయెంకా అసహనం వ్యక్తంచేశారు. బెంగళూరు కోసం గళమెత్తే వారిపై దాడులు చేసే ట్రెండ్ సరికాదని, దాన్ని మానుకోవాలని ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్ఓ మోహన్‌దాస్ పాయ్ ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

## అడ్డూఅదుపులేని బంగారం ధరలు

**- తులం ధర మరో మూడువేలు పెరుగుదల**

**హైదరాబాద్,అక్టోబర్21( వెలుతురు):**
దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే పసిడి ధర మంగళశారం దాదాపు రూ.3వేలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పుత్తడి ధర రూ.1.34 లక్షలు దాటింది. అటు వెండి ధర కూడా కేజీపై దాదాపు రూ.4వేలు పెరగడం గమనార్హం. హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర (24 క్యారెట్లు) రూ.1,31,600 పలికింది. మంగళవారం ఆ మొత్తం రూ.1,34,500కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,21,000గా ఉంది. మరోవైపు కిలో వెండి ధర సోమవారం రూ.1,67,300 పలికింది. నేడు ఆ ధర రూ.1,71,200కు పెరిగింది. గతవారం రూ.1.85 లక్షల వరకు ఎగబాకిన వెండి ధర ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గిరాకీ పెరగడంతో బంగారం, వెండి ధరలు మరోసారి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,335 డాలర్లు పలుకుతోంది. ఔన్సు వెండి ధర 51 డాలర్ల పైనే ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో అనిశ్చితి, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా టారిఫ్‌లు, డాలర్ విలువ తగ్గిపోతుండటం వంటి పరిణామాలతో పసిడిలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గుచూపుతున్నారు. ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్స్)లలో, కమొడిటీస్ ఎక్స్ఛేంజీలో గోల్డ్ ఫ్యూచర్స్‌పై పెట్టుబడులు పెడుతూనే ఉన్నారు. ఇక, పలు దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు, రాబోయేది పెళ్లిళ్ల సీజన్. దీంతో బంగారం ధర మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## బిల్లుల కోసం సచివాలయం ముందు ధర్నాలు

**- ధర్నా చౌక్‌గా మారిన సచివాలయం**
**- చిన్నకంట్రాక్టర్లకు చెల్లింపుల్లో నిర్లక్ష్యం**
**- ప్రజారోగ్యం విస్మరించి..బస్తీదవాఖానలపై నిర్లక్ష్యం**
**- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):**
పరిపాలన కేంద్రంగా ఉండాల్సిన సచివాలయం కాంగ్రెస్ పాలనలో ధర్నాచౌక్ లా మారిందని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మొన్న చిన్న కాంట్రాక్టర్లు సచివాలయం లోపల ధర్నా చేస్తే.. బిల్లులు చెల్లించాలంటూ ప్రభుత్వ అద్దె వాహన యజమానులు సచివాలయం ఎదుట ఆందోళన చేసిన దుస్థితి నెలకొందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ, అసమర్థ పాలనకు నిదర్శనమిదీ అని అన్నారు. కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. చిన్న కాంట్రాక్టర్లు, చిరు ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులు, జీతాలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. వాహన అద్దె బిల్లులు హైదరాబాద్‌లో 10 నెలలుగా, జిల్లాల్లో 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టడం అన్యాయమని అన్నారు. కమిషన్లు ఇవ్వడం లేదని అద్దె వాహనాల బిల్లులు చెల్లించడం లేదా అని నిలదీశారు. యజమానుల కష్టాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే అ÷-దదె వాహనాల పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్‌లు తీసేయడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మండిపడ్డారు. శేరిలింగంపల్లిలో బస్తీ దవాఖానను హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. ఏఏ మందులు అందుబాటులో ఉన్నాయి, వైద్య పరికరాలు పనితీరు, వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జీతాలు అందుతున్నాయా అని సిబ్బందిని అడగడంతో.. నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదని తమ కష్టాలను హరీశ్ రావుతో చెప్పుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ బస్తీ దవాఖానలను నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకాయిలు ఇవ్వడం లేదని చెప్పారు. గ్రీన్ చానల్ మాటలకే పరిమితమయిందని విమర్శించారు. ఈహెచ్ఎస్ కింద బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. బిల్లులను పెండింగ్ పెట్టడంతో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్తీ ప్రజలకు తమ గడప దగ్గరే వైద్యం అందించాలనే ఉద్దేశంతో.. నాడు కేసీఆర్ గారు రాష్ట్రం మొత్తంలో 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారు. వాటిలో 110 రకాల మందులను, 134 రకాల టెస్టులను ఉచితంగా చేసేవారు. కానీ 22 నెలల కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానాలకే సుస్తీ పట్టుకున్నది. లింగంపల్లిలో ఉన్న బస్తీ దవాఖానా సిబ్బంది తమకు 5-6 నెలల నుండి జీతాలు రావడం లేదని బాధపడుతున్నారు. నిత్యావసరమైన మందులు కూడా అందుబాటులో లేవు. రేవంత్ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. సీఎం రేవంత్ రెడ్డి కొత్త వైన్ షాపుల అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాదని విమర్శించారు. దరఖాస్తులు తక్కువ వచ్చాయని వారం రోజులు గడువు పెంచిండని మండిపడ్డారు. మద్యం దుకాణాల మీద, ఆదాయం మీద ధ్యాస తప్ప ప్రజల ఆరోగ్యం శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ కిట్ ఎందుకు రావడం లేదని, బస్తీ దవాఖానలో మందులు ఎందుకు లేవని నిలదీశారు. బస్తీ దవాఖానల సిబ్బందికి జీతాలు ఎందుకు వస్తలేవన్నారు. ఒక్కరోజైనా రివ్యూ చేశావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మద్యం దుకాణాల గురించి తప్ప గరీబ్ వాళ్ల గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చినంక నల్లా నీళ్లకు బిల్లులు వేసి పైసలు కట్టాలి అంటున్నరు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలె. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తేనే బస్తీ దవాఖానాలు బాగుపడతాయి.

## పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం



**జగిత్యాల,అక్టోబర్21( వెలుతురు):**
పార్టీ ఫిరాయించి వచ్చినోడికి పార్టీలో ప్రాధాన్యత ఇస్తారా..? అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించినోడికి ఇప్పటికీ సభ్యత్వం లేదంటూ పరోక్షంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్దాంతం ఏంటో అర్థం కావడం లేదు.. పార్టీ ఫిరాయించినోడు చెప్తేనే పనులు చేస్తున్నారని జీవన్ రెడ్డి అన్నారు. మొదటి నుంచి ఉన్న వారిని పట్టించుకోరా..? ఆవేదన చెందారు.మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శ్రీధర్ బాబు తన మానసిక క్షోభకు కారణమని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నన్ను మేకలా బలిచ్చారని వ్యాఖ్యానించారు. తనకు ఏ పదవులు అవసరం లేదని.. ఇకనుంచి కార్యకర్తలను కాపాడుకోవడమే తన పని అని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్?లో ఉన్న వారిని పట్టించుకోరా అని ప్రశ్నించారు. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రయారిటీ ఇస్తూ, మొదటి నుంచి ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్?గా మారింది. సంజయ్‌కి.. పదేళ్లు దోచుకున్న అనుభవం ఉందని ఆయన మాటలే వింటారా..?' అంటూ ్ర ÷ర్ అయ్యారు. తాము వలసదారులం కాదంటూ తాజాగా పార్టీలోకి చేరి పదవులనుభవిస్తున్న వారిపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చురకలు అంటించారు. మంత్రి శ్రీధర్‌బాబు, అడ్లూరి అడ్డుకోకపోతే ఆ రోజే కథ వేరుండేదంటూ అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో మేం కౌలుదారులం కాదు.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా కింద పోరాడుతున్నానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీలో నిజమైన కార్యకర్తలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులకు బీర్పూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీల్లో పదవులు ఇస్తున్నారని విమర్శించారు. పెంబట్ల దేవాలయం తప్ప, మిగతా అన్ని కమిటీలు బీఆర్ఎస్ నేతల చేతుల్లోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాస పౌలస్తేశ్వర స్వామి ఆలయ కమిటీలో సైతం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనుచరులకు స్థానం కల్పించారని ఆరోపించారు. వలసదారులకు ప్రాధాన్యత ఇస్తూ పోతే ఇక పార్టీలో తాము ఉండి ఎందుకని ప్రశ్నించారు. మీకు ఇష్టం లేకపోతే మమ్మల్ని బయటకు వెళ్లగొట్టండని అన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లో వలసదారుల ముందు తలవంచనని అన్నారు. ఒక్కోసారి రాత్రులు నిద్ర కూడా పట్టని పరిస్థితి నెలకొందని జీవన్ రెడ్డి అన్నారు. తమను కొద్దికొద్దిగా చంపకండని అన్నారు. ఒకేసారి నరికేసే నిర్ణయమైనా తీసుకోండని ఆవేదనతో అన్నారు. వలసదారుల్లా దోచుకునే వారిమి కాదని పదవులు ఉన్న లేకపోయినా పార్టీ కోసం ప్రజల కోసం పని చేసే తత్వం తన కార్యకర్తలదని అన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. జీవన్‌రెడ్డి ఆవేదనను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

## తిరుపతి గోశాలలో గోవుల మృతి

**ఆరోపణలపై వివరణ కోరుతూ భూమనకు నోటీసులు**

**తిరుపతి,అక్టోబర్ 21( వెలుతురు):**
వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తిరుపతి ఎస్వీ వర్సిటీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాలలో గోవుల మృతిపై భూమన చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ విషయంలోనే ఈ నెల 23న ఉదయం 11 గంటలకు విచారణ హాజరుకావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. శ్రీ వెంకటేశ్వర గోశాలలోని అధికారుల నిర్లక్ష్యం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పదుల సంఖ్యలో గోవులు అకాల మరణం చెందాయంటూ ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. వాటికి సరైన సంరక్షణ, వైద్యం అందించడంలో సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. అయితే, భూమన చేసిన ఈ ఆరోపణలు రాజకీయంగా సంచలనం సృష్టించాయి. మరోవైపు ఆయన చేసిన ఆరోపణలను పలువురు ఖండించారు. ఈ నేపథ్యంలోనే కొందరు భూమనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలోనే చేసిన ఆరోపణలపై వివరణ ఇవ్వాలని, సాక్ష్యాలు చూపాలంటూ భూమనకు నోటీసులు జారీ చేశారు. మరి పోలీసుల విచారణకు భూమన హాజరవుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది.



# కేటీఆర్ గురించి తప్పుగా మాట్లాడితే నాలుక చీరుతం బిడ్డ

**- కాంగ్రెస్ నేత గజ్జెల కాంతంపై బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీడి అనిల్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం..**



**వెలుతురు, హైదరాబాద్ అక్టోబర్ 21 :**
కాంగ్రెస్ నాయకుడు గజ్జెల కాంతం మీడియా సమావేశంలో కేటీఆర్ ని అవమానపరిచే విధంగా మాట్లడాన్ని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీడి అనిల్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియాతో ఆయన మాట్లా డుతూ.. కేటీఆర్ వల్లనే హైదరాబా ద్ లో నేడు ఐటీ రంగం కొత్తపుంతలు తొక్కిందని అన్నారు. దీంతో లక్షల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయని, హైదరాబాద్ కి కేటీఆర్ ఎన్నో కొత్త కంపెనీలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీ ఇండెక్స్ 2025లో హైదరాబాద్ కి స్థానం దక్కింది అంటే అది కేటీఆ ర్ వల్లనే అని స్పష్టం చేశారు. అదేవి ధంగా ఐటీ రంగంలో బెంగళూర్ నీ హైదరాబాద్ అధిగమించింది అంటే అది కేవలం కేటీఆర్ వల్లనే అని.. అలాంటి వ్యక్తి మీద గజ్జెల కాంతం అనే వ్యక్తి డ్రగ్స్ ఆరోపణలు చెయ డం సిగ్గు చేటు అన్నారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్ కి బాని సలు అవుతున్నారు అంటే మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత గానితనం వల్లనే అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులపై లేని పోనీ ఆరోపణలు మానుకుని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలపై దృష్టి సారించాలని సూచించారు.

## ఆరుట్లలో వంశీ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవంలో మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ




**మంచాల వెలుతురు అక్టోబర్ 21 :**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బుస్సు వంశీ ముదిరాజ్ జీవనోపాధిలో భాగంగా ఏర్పాటు చేసుకున్న వంశీ ఫోటోస్టూడియో ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ మంచాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాఘవ ఈసందర్భంగా మాట్లాడుతూ యువకుడు వంశీ ముదిరాజ్ తన సొంత స్వయంకృషితో వ్యాపారంలో ముందుకు వెళ్లాలి అనే పట్టుదలతో ఆలోచనచేసి ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు ప్రతి యువకుడికి సొంతంగా స్వయంకృషితో వ్యాపారం చేయాలి వ్యాపారంలో పైకి రావాలని ఆలోచన ఉండాలి అన్నారు అప్పుడే ఆర్థికంగా ఎదగా గలుగుతాం అని అన్నారు, ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకున్న వంశీ ముదిరాజ్ వ్యాపార పరంగా మంచిస్థాయికి ఎదగాలి మంచిపేరు తెచ్చుకోవాలి అందరికీ ఆదర్శంగా నిలవాలని అన్నారు ఈకార్యక్రమంలో వంశీ కుటుంబ సభ్యులు బుస్సు రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు




జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న మన్నారం నాగరాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా మంగళవారం రోజున నామినేషన్ వేయడం జరిగింది.
**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరవలేనివి

**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీసీ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**
ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక వ్యక్తి పోలీస్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఈ సందర్భంగా లింగంగౌడ్ పోలీసులు చేసినటువంటి సేవలను కొనియాడారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి,మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో అని వారి జీవితాలు త్యాగాలు వెలకట్ట లేనివి అని అన్నారు. 24 గంటలు విధులు నిర్వహించేది కేవలం పోలీస్ వారు మాత్రమేనని అన్నారు. శాంతి భద్రతలను పరిరక్షణ కోసం, నేరగాలను అదుపులో ఉంచుతూ వారు ప్రతిక్షణం పరితప్పిస్తుంటారని అన్నారు.

# రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వండి

**డిసిసి అధ్యక్ష పదవుల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ**



**ఇబ్రహీంపట్నం వెలుతురు అక్టోబర్ 21:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ తులిప్స్ హోటల్లో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అబ్జర్వర్ ఎంపీ రాబార్ట్ బ్రుష్, భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలు నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ పదవులున్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న లేకపోయినా ప్రజల పక్షానే ఉంటూ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అండగా ఉంటూ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాను అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నక్సలైట్ల అలజడి ఉన్నప్పుడు ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయభ్రాంతులకు గురై ఉంటే వారికి ధైర్యంచెప్పి అండగా ఉన్నాను అన్నారు కమ్యూనిస్టు కాంగ్రెస్ పార్టీ మధ్యన గొడవలు జరిగి పోలీసులు అక్రమ కేసులు పెట్టినప్పుడు కార్యకర్తలకు అండగా ఉన్నానన్నారు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి ఆపద వచ్చిన వారి దగ్గరకు వెళ్ళి నేను ఉన్నాను అని ధైర్యం చెప్పుతూ పార్టీ కోసం పనిచేస్తున్నానన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాకు నామినేటెడ్ పదవి కావాలి అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకుండా పోయింది అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకృషిని గుర్తించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని నాయకుల కార్యకర్తల అభిప్రాయం తెలుసుకొని నాకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి ఇచ్చి నాకు న్యాయం చేయగలరని కోరుకుంటున్నాను రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి కోసం నాయకుల కార్యకర్తల అభిప్రాయసేకరణ భాగంగానాకు మద్దతు తెలిపిన ప్రతినాయకునికి ప్రతీ కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను

## బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయిస్తా.. గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**
**- బీటీ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన అస్మత్ పూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు**



**మంచాల వెలుతురు అక్టోబర్ 21:**
మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామం నుండి జపాల మంచాలకు వెళ్ళేఆర్ అండ్ బి రోడ్డు వరకు ఉన్న లింకు రోడ్డుకు బిటిరోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ అస్మత్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం ప్రియతమ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి చేరుకొని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి అస్మత్ పూర్ గ్రామం నుండి మంచాల జాపాల రోడ్డువరకు ఉన్న లింకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది అన్నారు ప్రతి గ్రామానికి బిటి రోడ్డు ప్రతితండాకు బిటి రోడ్డు గ్రామాలకుల వెళ్ళే లింకురోడ్లు అన్నీ రాబోయే రోజుల్లో బీటీ రోడ్ల కోసం నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయిలో బీటీ రోడ్లు నిర్మాణం చేస్తామన్నారు ప్రతి గ్రామంలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేస్తామన్నారు ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమేనా లక్ష్యం అని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన అంటే ఏమిటో చేసి చూపిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ బోళ్ల జగన్ వింజమూరి ప్రేమాకర్ రెడ్డి మార సురేష్ కాంగ్రెస్ పార్టీ అస్మత్ పూర్ గ్రామశాఖ b అధ్యక్షులు మంతని వెంకటేష్ యాదవ్ ఎంఆర్ఆర్,యువసేన మండల అధ్యక్షులు మంతని శివ యాదవ్, నాయకులు పాండాల శ్రీనివాస్ గణేష్ పి మల్లేష్ ఎం పర్వతాలు వి.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించండి

**రాజ్ భవన్ (గవర్నర్ కార్యాలయం) లో వినతిపత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్**




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**
బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కోరుతూ రాజ్ భవన్ (గవర్నర్ కార్యాలయం) లో వినతిపత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర అసెంబ్లీ (అన్ని పార్టీలు) ఆమోదించి చట్టం చేశారని ఆ యొక్క చట్టం చేసిన బిల్లును ఆమోదించకుండా ఉండడం సరికాదన్నారు. రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును ఇన్ని రోజులు నాన్చుతు ఉండడంవల్ల బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు కావాలంటే బీసీ రిజర్వేషన్ల చట్టం రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపాలని రాష్ట్ర హైకోర్టు కూడా సూచించిందని హైకోర్టులో బీసీ రిజర్వేషన్లు నిలబడాలంటే బీసీ రిజర్వేషన్ల చట్టానికి తక్షణమే రాష్ట్ర గవర్నర్ గా మీరు ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రిజర్వేషన్లు ఆమోదించకుంటే తక్షణమే రాజీనామా చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు పెంచాల సతీష్ బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి అక్టోబర్ 21 వెలుతురు:**
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ నీ ఆల్విన్ కాలనీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్ నేత మంగళవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి మిఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల త్యాగం మరువలేనిది

**- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్**

**అమరావతి,అక్టోబర్21( వెలుతురు):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర పోలీసు సైనికులకు హృదయపూర్వక నివాళులు ఆర్పిస్తున్నాను అని ఆ పోస్టులో తెలిపారు. శాంతి, భద్రతల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు సిబ్బందికి అభినందనలు.. పోలీసుల త్యాగం, సేవ తర తరాలను ప్రేరేపిస్తోంది అన్నారు. ప్రజా భద్రత, చట్టం, శాంతి పరిరక్షణలో అప్రతిహతంగా పోలీసులు పని చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ రాసుకొచ్చారు. ఇక, క్రైమ్ రేటు తగ్గించడంలో పోలీసుల చేపట్టే ప్రణాళిక, ప్రజా ముఖ్య దృష్టి కోణం ప్రశంసనీయం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. విధుల పట్ల అంకితభావంతో పని చేసే పోలీసుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో దీపావళి పూజ వేడుకలు



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**
దీపావళి సందర్భంగా, హైదరాబాద్, కాచిగూడ లోని బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు నేతృత్వంలో సాంప్రదాయ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి, అందరి శ్రేయస్సు కోసం దైవిక ఆశీస్సులను కోరుతూ ఈ వేడుకను భక్తి, ఉత్సాహంతో నిర్వహించారు. ఉమా బిరాదర్, కృష్ణవేణి, ప్రియ, ప్రభు, సునీల్ కె, రాజ్ కుమార్, శ్రీనివాస్ గుప్తా, నరేష్ మరియు ఇతరులు సహా బజరంగ్ సేన తెలంగాణ సభ్యులు, మద్దతుదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ ఆనందకరమైన దీపాల పండుగ సందర్భంగా పాల్గొనేవారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఐక్యత, పండుగ స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా, శ్రీ ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలంగాణ ప్రజలకు తన హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం నిజమైన సారాన్ని ప్రతిబింబిస్తూ, ఐక్యత, సామరస్యం, సమాజ సేవ స్ఫూర్తితో పండుగను జరుపుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సామూహిక పురోగతి, సామాజిక సామరస్యం మరియు రాష్ట్రం, దేశం యొక్క నిరంతర శ్రేయస్సు కోసం ప్రార్థనలతో కార్యక్రమం ముగిసింది.

# బస్తీ దావఖానాల్లో మందులు కరువు..

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి అక్టోబర్ 21 వెలుతురు:**
బస్తీ దావఖానాల్లో కనీస వసతులు కరువయ్యాయని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఆరోపించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లోని బస్తీ దవాఖానాను స్థానిక నాయకులు, బస్తీ వాసులతో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ దవాఖానాల్లో ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు గత ఆరు నెలలుగా జీతాలు సక్రమంగా అందడం లేదని, ప్రజలకు అవసరమైన మందులు, ల్యాబ్ రిపోర్ట్ తీసుకురావడానికి సంబంధించిన రవాణా ఖర్చుల బిల్లు హాస్పిటల్ కి సంబంధించిన నిర్వహణ బిల్లులు చాలా కాలంగా రావడం లేదని పేర్కొన్నారు. జీతాలు రాక బిల్లులు రాక హాస్పిటల్ సిబ్బంది ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా బస్తీ దవాఖానా లను ప్రజల కోసం ప్రారంభించారని పేర్కొన్నారు. కెసిఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డాక్టర్లకి జీతాలు ఇవ్వక ట్రాన్స్పోర్ట్ , నిర్వహణకు డబ్బులు ఇవ్వకపోవడంతో బస్తి దవఖానా లను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాలని దృష్టిలో పెట్టుకొని వెంటనే డాక్టర్లకు జీతాలను ఇవ్వాలని నిర్వహణకు, రవాణాకు సంబంధించిన డబ్బులు చెల్లించాలని మందులు కూడా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

## మూడవత్ లోకకు ఆర్థిక సహాయం అందజేత...



**వెలుతురు, చారకొండ అక్టోబర్ 21 :**
మండల పరిధిలోని జేపల్లి గ్రామ పంచాయతీ, నెమలిగుట్ట తండాకు చెందిన మూడవత్ లోక అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం యాక్సిడెం ట్ జరిగి హైదరాబాద్ లో ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తండావాసులు మునిరా మ్ (ఎస్.బియం), పవన్, జైపాల్, మున్నా, కిషన్, భాస్కర్, సోమ్లా, రాములు.. హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరా మర్శించి రూ.9,500 ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా కొర్రవత్ పవన్ ద్వారా తండా సమీపంలోని భూమి కొన్న వ్యక్తి శ్రీధర్ దృష్టికి తీ సుకెళ్లడంతో ఆయన వెంటనే స్పం దించి చికిత్స నిమిత్తం రూ.3000 ఆర్థిక సాయం అందజేశారు.

## యాదవుల సదర్ సమ్మేళనానికి ప్రముఖులను ఆహ్వానించడానికి వెళ్లిన చౌటుప్పల మున్సిపల్, రూరల్ యాదవ కుటుంబీకులు



**చౌటుప్పల్ వెలుతురు అక్టోబర్ 21:**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని గాంధీ పార్కులో 25వ తేదీన సాయంత్రం 6 గంటలకు జరుగు సదర్ సమ్మేళనానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్, నల్లగొండ బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్, TRP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టి జానయ్య యాదవ్, మేకల ఇస్తారి ఫౌండేషన్ చైర్మన్ మేకల యాదన్న యాదవ్,లను కలిసి వారిని సదరు ఉత్సవానికి ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ యాదవ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మలేష్ యాదవ్, చౌటుప్పల మాజీ ఉపసర్పంచ్ పాక చిరంజీవి యాదవ్, చౌటుప్పల మున్సిపల్ బిజెపి సీనియర్ నాయకులు కడారి ఐలయ్య యాదవ్, మల్లన్న దేవాలయం కమిటీ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, యాదవ సంఘం జిల్లా డైరెక్టర్ నల్ల గణేష్ యాదవ్, యాదవ సంఘం మండల నాయకులు బద్దుల సుధాకర్ యాదవ్, బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు యాదవ్ ఉబ్బు లింగ స్వామి యాదవ్ వంటల రవి యాదవ్ ఎర్రసాని సేకర్ యాదవ్ మార్గం స్వామి యాదవ్ గోగు రవి యాదవ్ జాల శ్రీకాంత్ యాదవ్ ఆవుల రాజు యాదవ్ శివా యాదవ్ ముక్కార్ల జంగయ్య యాదవ్ గుండెబోయిన వేణు యాదవ్ పాక ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రంజోల్ రైతు వేదికలో రైతులకు యాసంగి, శనగ, కుసుమ విత్తనాలు పంపిణీ

**- రైతు సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యదేయం...**

**- ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగా రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**
రైతు సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యదేయమని జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి తెలిపారు. ఈరోజు జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేదికలో రైతులకు యాసంగి విత్తన పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి రైతులకు ఉచిత విత్తన పంపిణీ కార్యక్రమం లేకుండేదని ఇప్పుడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని అందులో భాగంగానే రాష్ట వ్యాప్తంగా శనగ, కుసుమ,వేరు శనగ తదితర విత్తనాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇంకా ఉద్యాన శాఖ తరపున కూడా అనేక రాయితీ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసిన ధ్రువీకరించడబడిన కుసుమ విత్తనాలను పండించిన తర్వాతా తరువాతి పంట కాలానికి మిగతా రైతులకు అందజేయాలి అని కోరారు. అలాగే ఈ విత్తనాన్ని 3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ వ్యవసాయ శాఖ ఏ డీ భిక్షపతి మండల వ్యవసాయ అధికారి లావణ్య వినోద్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ వీరేందర్ శివప్రియ వరలక్ష్మీ రైతు లు చంద్ర శేఖర్ రెడ్డి సంజీవ రెడ్డి రాములు మహిపాల్ మల్లన్న సయీద్ అహ్మద్ ప్రభాకర్ వెంకట్ నరసింహ రెడ్డి వీర రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ రూరల్ పిఎస్ పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**రూ.12,450లు నగదు స్వాధీనం, 13 పేకాట రాయుళ్ల అరెస్ట్...**

**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 21:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబా నగర్, రంజోల్, శిల్పా వెంచర్ లలోని పేకాట ఆడుతున్న వారిని జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ఎం. కాశీ నాథ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎస్ఐ కాశీ నాథ్ తెలిపిన వివరాల ప్రకారం...పక్కా సమాచారంతో పేకాట ఆడుతున్న విషయం తెలుసుకొని దాడి చేయగా 13 మందిని స్పాట్లో అరెస్ట్ చేశారు. పేకాట స్థావరంపై దాడిలో రూ.12,450లు నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాశీ నాథ్ మాట్లాడుతూ...మండల పరిధిలో ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గడితే కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మిగౌడ్ చిరువేరు విరాళం

**మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్**

**దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్**

**మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం - ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్**



**కేసముద్రం వెలుతురు అక్టోబర్ 21:**
కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా, ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ..20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లిం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న,నాంచారి శ్రీను,ఈసాల లక్ష్మయ్య, కొండ బత్తుల నరేష్, దేవరపు




వెంకన్న,తాటి ఉపేందర్, ముత్యం వెంకన్న బొమ్మర మల్లయ్య,షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్,షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్,కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు..

# మురికితో మునిగిపోతున్న జహీరాబాద్.. అధికారులు మాత్రం మౌనం!

**- జహీరాబాద్‌కి అవసరం శుభ్రత కాదు.. చైతన్యం!**



**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం చెత్తతో మునిగిపోయి మురికితో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాల్వలు చెత్తతో నిండిపోవడంతో దుర్వాసనతో ప్రజల జీవనం బాధాకరంగా మారింది. పట్టణంలో పర్యవేక్షణ లేకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల మురికినీరు వీధుల్లో పొంగిపొర్లుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులు హాజరు నమోదు చేసినా, కొద్దిసేపటికే తమ విధులను వదిలి వెళ్లిపోతున్నారని ప్రజలు చెబుతున్నారు. పట్టణాన్ని శుభ్రపరచాల్సిన వారు కొంతమంది పెద్దల ఇళ్లలో వ్యక్తిగత పనులు ు బట్టలు



ఉతకడం, వాకిళ్లు ఊడవడం, పిల్లలను చూసుకోవడం ు వంటివి చేస్తూ సమయం గడుపుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక వీధుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. చెత్త గుట్టల మధ్య ఊర కుక్కలు, పందులు, వీధి పశువులు విపరీతంగా పెరిగిపోయి ప్రజలకు ముప్పుగా మారాయి. వీటి దాడులతో చిన్నపిల్లలు, వృద్ధులు తరచూ గాయపడుతున్నారు. చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. ప్రజలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించడం లేదు. ఆరు నెలలకు ఒకసారి అయినా దోమల మందులు పిచికారీ చేయడం, ఫాగింగ్ చేయడం వంటి చర్యలు లేవని ప్రజలు వాపోతున్నారు. ఆరోగ్య సమస్యలు తీవ్రతరం అవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం మౌనం వహిస్తున్నారు. పట్టణ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నా ఫలితం మాత్రం మురికితో నిండిన వీధులు, వ్యాధులతో నిండిన జీవితాలే. ప్రజలు శుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్యవంతమైన వాతావరణం కోసం ఎదురు చూస్తున్నా అధికారుల నిర్లక్ష్యం తగ్గడం లేదు. ఈ పరిస్థితికి కారణం జహీరాబాద్ మున్సిపల్‌లో ప్రశ్నించే పాలకవర్గం లేకపోవడమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# అక్రమ కేసులతో పోరాటాన్ని ఆపలేరు

**- రెట్టింపు ఉత్సాహంతో ఐడిఎస్ఎంటి బాధితుల పక్షాన పోరాటం కొనసాగిస్తాం...**

**- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామరవి కిరణ్....**



**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 158లో ఉన్న ప్రభుత్వ భూములపై ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా అధికారం చెలాయిస్తున్నారని ఐడిఎస్ఎంటి బాధితులు ఆరోపించారు. సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమిలో గత ఇరువై సంవత్సరాలుగా ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లలో నిరుపేదలు నివాసం ఉంటున్నారు. అయితే, ఇటీవల కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమిని తమదని చెప్పుకుంటూ కోర్టు ఉత్తర్వుల పేరుతో ఇండ్లను, రోడ్లను, మురికి కాలువలను, మంజీరా నీటి పైపులైన్లను కూడా జేసీబీల సాయంతో ధ్వంసం చేస్తున్నారని బాధితులు తెలిపారు. ఇకపోతే, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా బాధితులు పలుమార్లు మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాలకు ఫిర్యాదులు సమర్పించినప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు లేకపోవడంతో, ఈ నెల 16న బాధితులు మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేశారు. కానీ సమస్య పరిష్కారానికి బదులుగా, నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు బాధితులపై పోలీసులు కేసులు నమోదు చేయడం తీవ్ర విమర్శలకు కారణమైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ, "ప్రైవేట్ వ్యక్తుల అక్రమ చర్యలకు మద్దతుగా అధికారుల మౌనం ఆందోళనకరమైనది. నిరసన తెలిపిన వారిపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన. అక్రమ కేసులతో మా పోరాటాన్ని ఆపలేరు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు రెట్టింపు ఉత్సాహంతో పోరాటం కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. అలాగే ఆయన, "కోర్టు ఉత్తర్వుల్లో ఎక్కడా రోడ్లు, కాలువలు, ఇండ్లను ధ్వంసం చేయమని పేర్కొనలేదు. అయినా అధికారులు ప్రైవేట్ వ్యక్తుల పక్షాన వ్యవహరించడం దారుణం" అని విమర్శించారు. సమావేశంలో నాయకులు వెంకటేశం గుప్తా, బాధితులు రియాజుద్దీన్, అలీముద్దీన్, పండరి, శ్రీనివాస్, విట్టల్, లాల్ ఖాన్, అక్బర్, అరుణ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**55 మంది అరెస్ట్, రూ.85,550 నగదు, 52 పేకాట ముక్కలు స్వాధీనం...**

**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో పేకాట ఆడుతున్న స్థావరాలపై జహీరాబాద్ పట్టణ పోలీసులు భారీ మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 55 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.85,550 నగదు మరియు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం, బాగారెడ్డి పల్లి, చెన్నారెడ్డి కాలనీ, మాణిక్ ప్రభు మహిళా ప్రాంతం, పోచమ్మ టెంపుల్ సమీపం, అర్యనగర్‌లో రెండు చోట్ల, అల్లిపూర్ గ్రామంలో రెండు చోట్ల కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించబడ్డారు. ఈ సమాచారం మేరకు, జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె. వినయ్ కుమార్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పోలీసులను గమనించిన జూదరులు కొంతమంది పారిపోవడానికి ప్రయత్నించారు, అయితే వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ ఐ కె వినయ్ కుమార్ వెల్లడించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రీతిగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ ఫీజులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

**ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్**




**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 21 :**
సంగారెడ్డి జిల్లా :- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (బీఏఎస్) పథకానికి చెందిన పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచిన రూ.200 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫీజులు విడుదల చేయకపోవడంతో బీఏఎస్ పథకం కింద చదువుతున్న విద్యార్థులను పాఠశాల యాజమాన్యాలు తరగతులకు రానివ్వడం లేదని ఆయన తెలిపారు. దీని కారణంగా విద్యార్థులు చదువులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెంటనే చర్యలు తీసుకొని ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని న్యాయవాది మోహీద్ పటేల్ ప్రభుత్వాన్ని కోరారు.

## కోహీర్ మండల పాఠశాలల్లో ఆకస్మికంగా పరిశీలించిన ఎంఇఓ జాకీర్ హుస్సేన్

*FLN బేస్‌లైన్, FA ఫలితాలు, SA 1 పరీక్షల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి....*





**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 21:** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి ఎంఇఓ జాకీర్ హుస్సేన్ ఆకస్మికంగా సందర్శించారు. ఉదయం ప్రార్థన సమయానికి ఎంపీపీస్ పర్షపల్లి పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం ఎంపీయూపిఎస్ బడంపేట్, ఎంపీయూ పిఎస్ మనియార్పల్లి, ఎంపీపీస్ లాల్ సింగ్ తాండా, ఎంపీపీస్ నాగిరెడ్డి పల్లి ఉర్దూ మీడియం పాఠశాలలను పర్యవేక్షించారు. పాఠశాలల్లో అమలు అవుతున్న (ఫేస్ లెవెల్ నౌలేజ్) బేస్‌లైన్ పరీక్ష రికార్డులను సమీక్షించి, విద్యార్థుల పఠన మరియు రచనా నైపుణ్యాలను మరింత మెరుగుపరచడానికి సూచనలు ఇచ్చారు. FLN సామర్థ్యాల్లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా పాఠశాల రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, FA-1 మరియు FA-2 పరీక్షల ఫలితాలను పరిగణనలోకి తీసుకుని, త్వరలో జరగబోయే SA-1 పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధతను పర్యవేక్షించమని సూచించారు. పాఠశాలల ఫలితాలను మెరుగుపరచడం, విద్యార్థుల సంఖ్య పెరగడం, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం, MDM పటిష్ట అమలు వంటి అంశాలపై కూడా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మార్గదర్శక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర రాజు, నాగేశ్వర్ రావు, హమేద్ బీన్ సయిద్ పాల్గొన్నారు. అనంతరం MRC కోహీర్‌లో SA-1 పరీక్ష పేపర్లు, పార్ట్ 2 పుస్తకాలు, కరదీపికలను వివిధ పాఠశాలలకు పంపిణీ చేశారు.

## నల్లగొండలో మత్తు మాత్రల దందా

**- పోలీసుల దాడిలో పలువరి అరెస్ట్**

**నల్లగొండ,అక్టోబర్21( వెలుతురు):** నల్గొండలో అక్రమంగా మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. ఈగల డ్రగ్ కంట్రోల్? బోర్డు అధికారుల తోపాటు నల్లగొండ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాను పట్టుకున్నారు.నల్లగొండ జిల్లాలో జోరుగా మత్తు గోలీల అక్రమ దందా సాగుతోంది. ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మాత్రలను విక్రయిస్తున్న ముఠాతోపాటు కొనుగులు చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి భారీగా మత్తు మాత్రలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో తొర్రూర్ మండలం కేంద్రంలోని ఓ మెడికల్ షాపునుంచి కొనుగోలుచేసి అక్రమంగా విక్రియస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. మంగళవారం నల్లగొండ పోలీసులు జరిపిన దాడిలో టాబ్లెట్లను అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ప్రధాన పెడ్లర్ మద్ జబినుల్లా, మెడికల్ షాపు ఓనర్ దారం కృష్ణసాయితోపాటు 8 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో 9మంది పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చరేశారు. మహ్మద్ జబీనుల్లా అనే వ్యక్తి గత కొంత కాలంగా మత్తు మాత్రలకు బానిపై కొనుగోలు, అమ్మకాలు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

## గత్యంతరం లేని పరిస్థితుల్లో కాల్పులు

**- రియాజ్ మృతిపై సిపి సాయిచైతన్య**

**నిజామాబాద్,అక్టోబర్21( వెలుతురు):** గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. పోలీసులపై దాడి క్రమంలో ఈ ఘటన జరిగిందన్నారు. రియాజ్ మృతి గురించి సీపీ సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఉదయం ఆసుపత్రిలో నిందితుడు రియాజ్ గొడవ చేశాడు. ఆసుపత్రిలో అద్దం పగలకొట్టి అందరిపై తిరగబడ్డాడు. విధుల్లో ఉన్న ఆసుపత్రి సిబ్బంది, పోలీసులపై రియాజ్ తిరగబడ్డాడు. గోల చేస్తున్న రియాజ్‌ను బెడ్‌పై పడుకోబెట్టే ప్రయత్నం చేశారు. కానిస్టేబుల్ దగ్గరున్న తుపాకీ లాక్కుని ట్రిగ్గర్ నొక్కే ప్రయత్నం చేశాడు. తుపాకీ కింద పడేయాలని ఆర్ఐ హెచ్చరించినా రియాజ్ వినలేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే రియాజ్‌పై ఆర్ఐ కాల్పులు జరిపారు. ఆర్ఐ కాల్పులు జరపగానే రియాజ్ నేలపై పడిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నాం అని సాయి చైతన్య తెలిపారు. రియాజ్ తిరుగుబాటు తత్వానికి కానిస్టేబుల్ ప్రమోద్ హత్యే నిదర్శనమన్నారు. అతను మామూలు నేరస్థుడు కాదన్నారు.

## నగలకోసం దుర్మార్గం

**- ఒంటరి మహిళను చంపి నగలతో ఉడాయింపు**

**కామారెడ్డి,అక్టోబర్21( వెలుతురు):** ఒంటిపై ఉన్న ఆభరణాల కోసం వృద్ధురాలిని హత్య చేసాడో దుండగుడు. ఒంటరి మహిళను చూసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం అంకోల్ తండాలో మంగళవారం కలకలం రేపింది. ఎస్సై రాఘవేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. అంకోల్ తండాకు చెందిన రాధిబాయి (67)ఒంటరిగా నివసిస్తోంది. సోమవారం దీపావళి పండుగ సందర్భంగా అదే గ్రామానికి చెందిన తన సోదరి లక్ష్మి.. తనను పూజకు తీసుకెళ్లేందుకు ఇంటికి వెళ్లింది. తలుపులు కొట్టి పిలిచినా ఆమె స్పందించకపోవడంతో కిటికీ నుంచి చూసింది. అదే గ్రామానికి చెందిన వ్యక్తి మెగవాత్ సవాయిసింగ్ రాధిబాయి ఇంట్లో ఉండడాన్ని గమనించింది. అతడు రాధిబాయి తలపై మూడు సార్లు కొట్టి ఆమె రెండు చేతులకు ఉన్న కడియాలను లాక్కోని తలుపులు తెరిచాడు. అప్పటికే అక్కడికి వచ్చిన లక్ష్మిని గమనించాడు. ఆమెను కొట్టి అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన బంధువులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బాన్సువాడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యగా పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేస్తున్నారు. రాధిబాయి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాధిబాయి భర్త కొన్నేళ్ల కిందట మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 6 నెలల క్రితం ఓ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సకాలంలో ధాన్యం కొనుగోళ్లు

**- రైతులకు కలెక్టర్ వినయ్ హామీ**

**నిజామాబాద్,అక్టోబర్21( వెలుతురు):** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో ధాన్యం సేకరణ చేపట్టాలని అన్నారు. ద్దతు ధరలు చెల్లించి ధాన్యం సేకరించాలన్నారు. రైతులు కూడా తేమలేకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహ, ఎమ్మార్వో విట్టల్ పాల్గొన్నారు. ఇదిలావుంటే ధర్పల్లి మండలంలోని వాడి, మద్దుల్ తండా, హోన్నజీపేట్, ఇందల్ వాయి మండలాల్లోని చంద్రాయన్ పల్లి, నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి వర్షం కురిసింది. ఈ వానకు కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కోత దశకు చేరిన వరి పంట నేలకొరిగింది. చేతికి అందిన పంట కాస్త వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు. తమను ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

## రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ రబ్బీ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు

**వెలుతురు నారాయణఖేడ్ అక్టోబర్ 21 :** మెదక్ జిల్లా :- ఎస్ జి ఎఫ్ రబ్బీ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అండర్-19 విభాగంలో ముగ్గురు విద్యార్థులు (ఇర్ఫాన్, ఆసిప్, అమన్) ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ రబ్బీ పోటీలకు ఎంపిక అయినట్టు ఉమ్మడి మెదక్ జిల్లా కళాశాలల





ప్రధాన కార్యదర్శి గణపతి, గణేష్, ధన్ రాజ్, మారుతి, శ్రీనాథ్, నవీన్ తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా పి.ఇ.టి, పి.డి లు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## కుటుంబ పార్టీలను ఓడించాలి

**- బిజెపి అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,అక్టోబర్21( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు.మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని కిషన్‌రెడ్డి కోరారు. జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది.

## బంగాళా ఖాతంలో అల్పపీడనం

***తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వర్షాలు***

**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):** తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఇవాళ ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆ తర్వాత పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర వైపు కదులుతూ 24గంటల్లో మరింత బలపడే అవకాశాలున్నాయని తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం, శుక్రవారాల్లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని.. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో భారీ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, జనగాం, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలతో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

## దీపావళి నాడు విషాదం

**- బైకర్‌ను ఢీకొట్టిన కారు..బాలుడు మృతి**

**హైదరాబాద్,అక్టోబర్21( వెలుతురు):** రంగారెడ్డి జిల్లా నార్సింగి మండలంలోని పుప్పాలగూడ అల్కాపూరీ కాలనీలో సోమవారం రాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. టపాసులు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వస్తున్న తండ్రికొడుకుపై వేగంగా దూసుకొచ్చిన కారు బీభత్సం సృష్టించింది. పుప్పాలగూడ ప్రాంతానికి చెందిన వ్యక్తి తన కుమారుడు కుశల జోయల్‌తో కలిసి బైక్‌పై ఇంటికి వస్తుండగా, ఎదురుగా వచ్చిన కారు బైక్‌ను ఢీ కొట్టింది. వేగంగా ఢీకొనడంతో బాలుడు రోడ్డుపై పడిపోగా, అదే కారు అతనిపై నుంచి దూసుకెళ్లింది. తండ్రి తీవ్రంగా గాయపడ్డాడు. తక్షణమే స్థానికులు స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదం నెలకొంది. కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు నార్సింగి పోలీసులు తెలిపారు.

## పాములవాగు వంతెన పునరుద్ధరణ

**- ప్రారంభమైన బస్సుల రాకపోకలు**

**కామారెడ్డి,అక్టోబర్21( వెలుతురు):** ఇటీవల భారీ వర్షాలతో వచ్చిన వరదలకు కొట్టుకు పోయిన వంతెన పునరుద్ధరించారు. దీంతో వంతెనపై మళ్లీ రాకపోకలు ప్రారంభం అయ్యాయి. పాములవాగు వంతెన పనులు పూర్తి చేసి ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి వైపునకు బస్సులను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సులు వెళ్లే మార్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పాములవాగు వంతెన కొట్టుకపోయింది. దీంతో ఈ మార్గంలో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపేశారు. సీఎం రేవంత్ రెడ్డి వంతెనను సందర్శించి.. డైవర్షన్ రోడ్డు నిర్మించి రాకపోకలు పునరుద్ధరి స్తామని హామీ ఇచ్చారు. డైవర్షన్ రోడ్డు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు డైవర్షన్ రోడ్డు పనులు పూర్తి చేయడంతో మంగళవారం నుంచి ఆర్టీసీ అధికారులు కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి, నిజాంసాగర్, పిట్లం బస్టాండ్ వరకు బస్సులను ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సత్వరంగా పనులు చేసినందుకు అభినందించారు.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలిసిస్ కేంద్రాలు

**- వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

**అమరావతి,అక్టోబర్21( వెలుతురు):** రాష్ట్రంలో కొత్తగా 7 ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం 232 డయాలసిస్ కేంద్రాలు పని చేస్తుండగా.. కొత్తగా రానున్న కేంద్రాలతో కలిపి వీటి సంఖ్య 239కి చేరుతుందన్నారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం కింద కొత్త డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానుండగా.. ఒక్కొక్క కేంద్రంలో రూ.75 లక్షల విలువ చేసే రక్త శుద్ధి యంత్రాలు, పరికరాలు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. కొత్తగా విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, నెల్లూరు జిల్లా జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. ప్రతి కేంద్రంలో రోజు 3 సెషన్ల ద్వారా 15 మందికి రక్తశుద్ధి చేయనున్నారని వెల్లడించారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ

**తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్**



**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):** నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులు నిందితుడు రియాజ్ ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. ఈ ఎన్‌కౌంటర్‌ను హైకోర్టు, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకుని న్యాయ విచారణ జరపాలని కోరింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా, వారికి శిక్ష పడేలా చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య డిమాండ్ చేశారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వారిపై హత్యా నేరం మోపాలన్నారు. 'నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానలో కానిస్టేబుల్ తుపాకీ గుంజుకుని, అతనిపై తిరగబడ్డాడనే పేరుతో షేక్ రియాజ్‌ని పోలీసులు చంపేయటం బూటకపు ఎన్‌కౌంటర్ మాత్రమే కాక, ఇది తెలంగాణా పోలీసు శాఖలో పెరుగుతున్న హింసాప్రవృత్తికి నిదర్శనం అన్నారు. ఈ నెల 17న బైకులు, చైన్ స్నాచింగ్ లాంటి దొంగతనాలకు పాల్పడుతున్న రియాజ్‌ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో.. బైక్ నడుపుతున్న కానిస్టేబుల్ ప్రమోద్‌ను కత్తితో పొడిచి, అక్కడి నుండి పారిపోయాడు. ఊహించని ఈ దాడి కారణంగా కానిస్టేబుల్ అక్కడికక్కడే చనిపోయాడు. ఆ కానిస్టేబుల్ న్యాయంగా డ్యూటీ నిర్వహిస్తుండగా, అతనిపై జరిగిన దాడిలో చనిపోవటం చాలా బాధాకరం. హంతకునికి ఖచ్చితంగా శిక్ష పడాల్సిందే. అయితే ఆ శిక్షను ఎవరు అమలు చేయాలనేదే నాగరిక సమాజంలో కీలకమైన విషయం. నిందితుడు ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్ష నుంచి తప్పించుకోకుండా పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో అతని నేరాన్ని నిరూపించి, చట్ట ప్రకారం కోర్టు ద్వారా శిక్ష పడేలా చేయటానికి అవకాశాలున్నాయి. కానీ, అలా కాకుండా పోలీస్ వ్యవస్థ రియాజ్‌ను హత్య చేయాలని ముందే నిర్ణయించుకున్నట్టుగా అనిపిస్తున్నది. ముందస్తు పథకం ప్రకారమే పోలీసుల మీద మరొకరు తిరుగుబాటు చేయకుండా, రియాజ్ ఉదంతం ఒక బెదిరింపుగా ఉండాలని చేసిన కౌంటర్ హత్య అని మా అనుమానం. తెలంగాణ పోలీసుల మానసిక వైఖరి, వారి ఎన్‌కౌంటర్ల చరిత్రలే ఇందుకు ఆధారాలు అన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు అంటే తెలియని సామాన్య ప్రజలు ఈ విషయంలో పోలీసులకు వత్తాసు పలుకుతుండవచ్చు. కానీ, ఒక సమాజం నియమబద్ధంగా నడావలా లేక, కంటికి కన్ను, పంటికి పన్ను అనే ఆటవిక సమాజం లాగా నడవాలా అనేది మెజారిటీ మద్దతు ఉందనే పేరుతో నడవాల్సిన వ్యవహారం కాదు. ఒక ఆసుపత్రి నాలుగో అంతస్తులో, చుట్టుపక్కల వేరెవరు రోగులూ, వారి బంధువులూ లేకుండా ఉంచిన గదిలో జరిగిన ఈ హత్య నిజమైన ఎన్‌కౌంటర్ కాదని, బూటకపు ఎన్‌కౌంటర్ అని నిరూపించడానికి మృతుని బంధువులకు గానీ, హక్కుల సంఘాలకు గానీ, స్వచ్ఛంద సంస్థలకు గానీ ఎటువంటి అవకాశం ఉండదు. కాబట్టి రూల్ ఆఫ్ లాను, కోర్టులను, రాజ్యాంగ నియమాలని కాపాడటమా, లేక 'వారిలో ఒక మనిషి చనిపోతే వారు ఊరుకుంటారా?' అని సరిపెట్టటమా అనేది ఈరోజు ప్రభుత్వం, రాష్ట్ర, జాతీయ మానవ హక్కుల కమిషన్లు, హైకోర్టు, సుప్రీంకోర్టుల ముందూ ఉన్న ప్రశ్న అని మానవ హక్కుల వేదిక నేతలు అన్నారు.

# “గద్దెల కోసం కులపెను పంథా - బీసీలపై మోసం శాశ్వతమా?”

*దేశ రాజకీయాల్లో ప్రాధాన్యత కలిగిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలు బీసీల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి కలిగిలేవని చెప్పడం అవసరం కాదు. ఈ పార్టీలు తమ విధానాల్లో సమానత్వం, సామాజిక న్యాయం అనే నినాదాలు నిత్యం వినిపించుకుంటున్నా, వాస్తవానికి ఆ మాటలు కేవలం ఓటు రాజకీయం కోసమేనని స్పష్టంగా కనిపిస్తోంది.హక్కుల విషయంలో, పదవుల విషయంలో, పాలనలో భాగస్వామ్య విషయంలో బీసీలను ఎప్పటికీ రెండో శ్రేణిలోనే ఉంచారు. రాష్ట్రపతి పదవి నుంచి పంచాయతీ సభ్య స్థాయి వరకూ ఉన్న ప్రతి స్థానం*

*- నిర్ణాయక పదవులన్నీ ఇతర వర్గాలకే దక్కేలా వ్యవస్థను అల్లుకున్నారు. ఓటు సమయం వచ్చినప్పుడు బీసీ ఓటు బ్యాంక్ అవసరంగా గుర్తు వస్తారు. కానీ ఎన్నికల తర్వాత ఆ వర్గానికి ప్రాధాన్యతను మరిచి, అధికారం, పదవులు, అధికార ప్రక్రియల్లో వారిని పూర్తిగా దూరం పెడతారు. ఇది కేవలం ఒక పార్టీ తప్పుగా వ్యవహరించింది అన్న సమస్య కాదు.ః కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల వరకూ, బీజేపీ నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వరకు అందరు పాటిస్తున్న మామూలు రాజకీయం.*

## బీసీలను దూరంగా ఉంచిన కాంగ్రెస్ పార్టీ పాలన

## నాలుగు దశాబ్దాల అవహేళన

భారత స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజకీయాధికారాన్ని అధికంగా స్వాధీనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ తన మొదటి నాలుగు దశాబ్దాల పాలనలో బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదు. ఈ నిజం రాజకీయంగా, సామాజికంగా ఎంతో కీలకమైన అంశం. ప్రత్యేకించి 1950 నుంచి 2000 మధ్య కాలంలో ప్రధాన మంత్రిగా పని చేసిన నాయకులలో ఒక్కరు కూడా బీసీ వర్గానికి చెందకపోవడం ఈ వ్యవస్థలో నెలకొన్న అసమానతలకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. పాలనా స్థాయిలో, పార్టీలో కీలక పదవుల్లో, మంత్రి మండలుల్లో బీసీలకు స్థానం ఇవ్వకపోవడం కేవలం అపహాస్యం మాత్రమే కాదు, అది రాజకీయంగా ఆ వర్గాన్ని ప్రాతినిధ్యం లేని స్థితిలో ఉంచే కుట్రగా భావించవచ్చు.

ఈ నాలుగు దశాబ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని పాలించినంత కాలం, ఆ పార్టీ నుంచి ప్రధాన మంత్రులుగా వచ్చేవారు ఎవరూ సామాన్య బీసీ వర్గాలకు చెందినవారు కాకపోవడం బాధాకరం. అగ్రవర్ణాలకు, ముస్లిం మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, బీసీలను నిర్లక్ష్యం చేయడంలో కాంగ్రెస్ ముందుండింది. బీసీ సామాజిక వర్గం దేశ జనాభాలో చాలా పెద్ద శాతాన్ని కలిగి ఉన్నా, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో మాత్రం కనీస స్థాయిలో కూడా అవకాశాలు ఇవ్వలేదు.

ఒకవేళ టికెట్ల విషయంలో చూసినా ఇదే తీరు కనిపిస్తుంది. ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వడంలో పార్టీలు సామాజిక సమీకరణాలపై దృష్టి పెట్టాలన్న భావనను పాటించకపోవడం స్పష్టంగా కనబడింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, టికెట్లు ఇవ్వడంలో అగ్రవర్ణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది. బీసీలకు అధిక సంఖ్యలో టికెట్లు ఇచ్చిన సందర్భాలు వేరే పార్టీలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఒకవేళ టికెట్లు ఇచ్చినా, గెలిచే అవకాశాలు లేని స్థానాల్లోనే ఇవ్వడం కూడా సాధారణంగా జరిగింది. మంత్రి మండలిలో స్థానం ఇచ్చే విషయంలోనూ ఇదే వ్యవస్థ కొనసాగింది.

కాంగ్రెస్ పార్టీ నిర్వహణలో కీలక బాధ్యతలు, ఆలోచనాపరమైన నిర్ణయాధికారాలు అధికంగా అగ్రవర్ణ నాయకులకే కేటాయించబడ్డాయి. పార్టీ అధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శులు, ముఖ్యమంత్రుల ఎంపిక వంటి అంశాల్లో బీసీల పాత్ర కనిపించదు. బీసీలు చాలా సందర్భాల్లో కేవలం ఓటర్లుగా ఉపయోగించబడ్డారు గానీ నాయకులుగా ఎదిగే అవకాశాలు కల్పించలేదు.

ఇది రాజకీయ నైతికతను ప్రశ్నించాల్సిన అంశం. ఓ సామాజిక వర్గం ఎన్ని లక్షల ఓట్లతో అధికారానికి దోహదపడినా, పాలనా ప్రమేయంలో మాత్రం వారిని పూర్తిగా విస్మరించడం ప్రజాస్వామ్యానికి శల్యంగా మారుతుంది. ఈ విధానం బీసీల్లో అసంతృప్తిని పెంచడమే కాదు, సామాజిక న్యాయానికి కూడా విరుద్ధంగా ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలనా ప్రాతినిధ్యం అన్నది అన్ని వర్గాలకూ అందుబాటులో ఉండాలి. కానీ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ సూత్రం ఘోరంగా విఫలమైంది.

ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులను కేవలం ఓటు బ్యాంకుల్లా చూడడం, కానీ వారి సమస్యలపై తీవ్రమైన చర్చ లేకపోవడం కొనసాగుతూనే ఉంది. ఇది మారకపోతే, బీసీ వర్గాల విశ్వాసం తిరిగి పొందడం కాంగ్రెస్ పార్టీకి చాల కష్టమే.

బీజేపీ పార్టీ హిందుత్వ ఎజెండాను ప్రధానంగా ముందుకు నెడుతుంది. దేశవ్యాప్తంగా హిందూ ధర్మాన్ని రాజకీయంగా వినియోగిస్తూ, మతపరమైన భావోద్వేగాలను ప్రేరేపించి ఓట్లను గెలుచుకునే యత్నం చేస్తోంది. అయితే, ఈ హిందుత్వ నినాదంలో బీసీలకు గల స్థానం గణనీయంగా లేదనే విమర్శలు రాజకీయ వర్గాల నుండి వస్తున్నాయి. బీజేపీ పార్టీ ఎన్నికల సమయంలో మాత్రం బీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ వర్గానికి చెందిన ఓటర్లను ఆకర్షించేందుకు నేతలు బీసీ సంక్షేమం గురించి భరోసాలు ఇచ్చినా, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేసే దిశగా గాని, బీసీలకు అధికారికార రాజకీయ పదవులు ఇవ్వడంలో గాని పెద్దగా ప్రాధాన్యం చూపడం లేదు.

ప్రస్తుతం కేంద్ర మంత్రివర్గాన్ని పరిశీలించినా, బీసీలకు కనీస ప్రాతినిధ్యమూ కల్పించని వాస్తవం స్పష్టమవుతోంది. కొన్ని నియమిత పదవుల్లో బీసీ నాయకులను నియమించినా, వారు ప్రభావవంతమైన హోదాలు చేపట్టలేని స్థితిలో ఉన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో కీలక మంత్రిత్వ శాఖలన్నీ ప్రధానంగా అగ్రకులాలకు చెందిన నాయకుల చేతుల్లోనే ఉన్నాయి. బీసీలకు అప్పగించే శాఖలు సాధారణంగా రెండో స్థాయిలో ఉండే హౌసింగ్, పశుసంవర్ధన, సహకార శాఖలు వంటివే. దీని వల్ల వారి నిర్ణయాధికారం గణనీయంగా పరిమితమవుతుంది.

ఇదే పరిస్థితి రాష్ట్ర స్థాయిలోనూ కనిపిస్తుంది. గత నాలుగు పదుల కాలాన్ని పరిశీలిస్తే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీ వర్గానికి చెందిన ముఖ్యమంత్రులు చాలా తక్కువగా ఉన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి ప్రధాన రాష్ట్రాల్లో ఎప్పుడూ అగ్రకులాల నేతలకే ముఖ్యమంత్రి పదవులు లభిస్తున్నాయి. కేవలం బలహీన రాష్ట్రాల్లో లేదా అధికారం లేని సమయంలో దిద్దుబాటు చర్యలుగా బీసీలకు కొన్ని పదవులు ఇవ్వడం తప్ప, వారిని నిజమైన నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఎలాంటి చొరవా కనిపించదు.

ఒకప్పుడు ఖండూరి (ఉత్తరాఖండ్) లాంటి నేతలు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించినా, వారు కూడా పార్టీలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగలేకపోయారు. అలాగే, బీజేపీ తమ విధానాల్లో బీసీ సామాజిక న్యాయాన్ని అనుసరిస్తుందనే చూపించే ప్రయత్నంలో బీసీ మోర్చా, బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఇవి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగించే విధంగా పనిచేయడం లేదనే తప్ప, కేవలం ప్రచారాత్మక పద్ధతులకే పరిమితమయ్యాయి.

ఇంకా, బీజేపీ మోదీ హయాంలో బీసీలకు సామాజిక న్యాయం కల్పించామని చెబుతూ, “వెనుకబడిన వర్గాల సంక్షేమం” అనే పదబంధాలను ఉపయోగించినా, యథార్థంలో బీసీ జాబితా పునసమీక్ష, కుల గణన, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీల ప్రాతినిధ్యం వంటి కీలక అంశాల్లో పెద్దగా పురోగతి లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బీసీలకు రిజర్వేషన్లను తగ్గించే చర్యలు తీసుకున్న సందర్భాలూ ఉన్నాయంటే, ఆ పార్టీ వైఖరి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

మొత్తంగా చూస్తే, బీజేపీ పార్టీ హిందుత్వ భావజాలంతో ముందుకు సాగుతున్నప్పటికీ, బీసీలను మోసం చేస్తున్నది అనిపించే స్థాయిలో వ్యవహరిస్తోంది. పార్టీకి వారు ఓటు వేయడమే ముఖ్యం కానీ, అధికారంలో వారు నిలవడం మాత్రం ఆ పార్టీకిష్టం లేనట్టు ఉంది. ఇది సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమే కాదు, బీసీ సామాజికవర్గం ప్రగతికి కూడా ఘాతకంగా మారుతుంది. అందుకే బీసీ సంఘాలు, నాయకులు ఈ అన్యాయాన్ని ఎదుర్కొనేలా సంఘటితంగా పోరాడాల్సిన అవసరం నెలకొంది.

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించలేకపోయిన విషయం గణాంకాలతో స్పష్టంగా కనిపిస్తుంది. ఎన్నికల సమయంలో బీసీ ఓట్ల కోసం హామీలు ఇచ్చినప్పటికీ, వాటిని అమలు చేయడంలో పార్టీ వెనుకబడింది. ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్నా, అధికారం మొత్తం తన చేతుల్లో ఉన్నా, కేసీఆర్ బీసీలను అధికారంలో భాగస్వాములను చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారు.

ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇచ్చే విషయంలోనూ, ఎమ్మెల్సీ నామినేషన్ల విషయంలోనూ బీసీలకు ఎంతో తక్కువ అవకాశాలు దక్కాయి. అలాగే రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, కమిటీలు, సంస్థల పాలక మండళ్లలోనూ బీసీలకు ప్రాధాన్యత లేదు. కొన్ని పదవులు ఇచ్చినా, అవి చెల్లింపులేని గౌరవ పదవులుగా మిగిలిపోయాయి. బీసీ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ, దాని సిఫార్సులను తక్కువచేసిన తీరులో ప్రభుత్వం నిజమైన బీసీ హితైషిత్వం గలదా అన్న అనుమానాలు పుట్టాయి.

బీసీల్లోని అనేక ఉపకులాల సమస్యలు, భవిష్యత్ కోసం అవసరమైన ప్రణాళికలు, ఉపాధి అవకాశాలు వంటి కీలక అంశాలపై బీఆర్ఎస్ పార్టీ దృష్టి పెట్టకపోవడం వల్ల, ఆ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. చివరికి బీసీ సంఘాలు, నేతలు, మేధావులు కూడా బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నిజమైన బీసీ హితైషి కాదని స్పష్టమవుతోంది.

## ముస్లిం బీసీలను పట్టించుకోని ఎంఐఎం :

దేశ రాజకీయాల్లో మైనారిటీ ముస్లింలకు స్వరంగా నిలుస్తున్నట్లు చెప్పుకునే ఎంఐఎం (అసదుద్దీన్ ఒవైసీ నాయకత్వంలోని పార్టీ) వాస్తవానికి అన్ని ముస్లింల తరఫున కాదని, ముఖ్యంగా ముస్లిం బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదనే వాదన దృఢమవుతోంది. ముస్లింలలోనూ అనేక కుల వర్గాలు ఉన్నాయి. షేక్, సైద్, ఖురేషి, మొమిన్, మనిహార్, జులాహా, నాయీ, హజాం, రైన్, మలక్ వంటి అనేక వర్గాలు బీసీగా గుర్తింపు పొందినవే. కానీ వీరికి ఎంఐఎం పార్టీలో నాయకత్వం లభించడమూ లేదు, నియోజకవర్గాల్లో టికెట్లు ఇవ్వడమూ జరగడం లేదు. హైదరాబాద్ నగర పాలక సంస్థ (GHMC) ఎన్నికల సమయంలో ఎంఐఎం ఇచ్చిన అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే, అనేకమంది ఉన్నత వర్గాల ముస్లింలకే టికెట్లు ఇచ్చిన సందర్భాలు స్పష్టంగా కనిపిస్తాయి. ముస్లిం బీసీలు నివసించే అబ్బాపూర్, నయాపూల్, ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, రాజేంద్రనగర్ ప్రాంతాల్లోనూ వీరి ప్రతినిధిత్వం ఎంఐఎం నుంచి దాదాపుగా కనిపించదు. అయితే ఓటింగ్ సమయంలో మాత్రం ముస్లింలు అన్నీ వర్గాలవారినీ ఒకే కోటలో చేర్చి ఓటు వేయించుకోవడం జరుగుతోంది. ఒక ముస్లిం మైనారిటీ పార్టీగా ఎంఐఎం తరచూ ముస్లిం సమస్యలపై మాట్లాడినట్టుగా కనిపించినా, ముస్లిం బీసీల ప్రత్యేక అవసరాలు, సామాజిక వెనుకబాటుతనం, విద్యా అవకాశాల లోపం వంటి అంశాలపై అసెంబ్లీలోనో, పార్లమెంటులోనో గళమెత్తిన దాఖలాలు లేవు. ముస్లిం బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు పెంచాలని కోరడం, వారి జీవన పరిస్థితులపై అధ్యయనం చేయాలన్న డిమాండ్లు చేయడం వంటి కార్యక్రమాలు ఎంఐఎం నుంచి కనీసం ప్రస్తావనకూడా రావడం లేదు. ఇది ఆ పార్టీ బీసీల పట్ల ఆసక్తి లేదని స్పష్టంగా సూచిస్తోంది.

ఎంఐఎం పార్టీ దశాబ్దాలు నుంచి హైదరాబాద్‌లోని ముస్లిం ఓట్లపై ఆధిపత్యం చలాయిస్తోంది. అయినప్పటికీ ముస్లిం బీసీలకు రాజకీయం ఒక కలగానే మిగిలిపోయింది. నాయకత్వంలోని మొట్టమొదటి వరుసలో ఉన్నవారంతా సామాన్య ముస్లిం వర్గాల వారు కాకుండా ఉన్నత వర్గాలవారే. ఇది పార్టీ నిర్మాణం స్థాయిలోనే అసమానతలు ఉన్నాయన్న సంకేతం. ప్రస్తుతం రాష్ట్రాల్లో ప్రభుత్వం బీసీ ఓట్లపై దృష్టిపెడుతుంటే, ముస్లిం బీసీలు తమ హక్కుల కోసం ప్రత్యేక రాజకీయ చైతన్యం కలిగించుకోవాల్సిన అవసరం ఉంది. ఎంఐఎం పార్టీ వాళ్ళే తమ సమస్యల్ని పట్టించుకుంటారన్న భ్రమ విడిచిపెట్టి, కొత్త వేదికలు, కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయ ప్రాతినిధ్యం లేకపోతే అభివృద్ధి జరగదు.ఎంఐఎం పార్టీ ముస్లింలకు స్వరంగా మాట్లాడినా, బీసీ ముస్లింల పట్ల శ్రద్ధ లేదు. ఇది ఓ రాజకీయ వ్యూహంగా, వర్గపరమైన అసమానతలుగా మారుతోంది. దీనిపై బీసీ ముస్లింలు విమర్శనాత్మకంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు కూడా ముస్లిం బీసీల కోసం ప్రత్యేక డేటా సేకరించి, వారికోసం ప్రత్యేక అభివృద్ధి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## బీసీలను నాయకత్వ స్థాయికి తీసుకురాగలిగే కమ్యూనిస్టు ఉద్యమం ఎందుకు విఫలమైంది?

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశ రాజకీయం ఎన్నో మార్పులకు లోనైంది. దేశ ప్రజల ఆకాంక్షల్ని ప్రతిబింబించేలా అనేక పార్టీలు ఏర్పడ్డాయి. వాటిలో కమ్యూనిస్టు పార్టీలు ప్రత్యేకస్థానం కలిగి ఉన్నాయి. సమానత్వాన్ని, శ్రమజీవుల హక్కులను, కులవాద వ్యతిరేకతను మేధోమథనంగా వినిపించిన ఈ పార్టీలు నిజమైన ప్రజాపక్షపాతులుగా అభివృద్ధి చెందాల్సిన సందర్భాల్లోప్రత్యక్షంగా నడిచే రాజకీయ వ్యవహారాల్లో మాత్రం బీసీలకు నాయకత్వం కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయి.

తెలంగాణలో జరిగిన ఆయుధపోరాటంలో బీసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో బీసీల పాత్ర ప్రాముఖ్యత గలది. కానీ ఈ ఉద్యమాల వేదికలపై పనిచేసిన బీసీ యువతను, ఉద్యమంలో నడిచిన నాయకత్వాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకురావడంలో, పాలనలో వాటా కల్పించడంలో కమ్యూనిస్టు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయి.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సీపీఐ, సీపీఎం వంటి పార్టీల్లో ఉన్న రాష్ట్ర నాయకత్వంలో బీసీ ప్రాతినిధ్యం ఎంతమాత్రం లేదనేది వరుసగా జరిగే పార్టీ సమావేశాల ఆధారంగా స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ పాలక మండళ్లలో, పాలసీ డిసిషన్ కమిటీల్లో, పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో కూడా బీసీలు అనేక దశాబ్దాలుగా అవమానితులుగా మిగిలారు.ఇది ఖాళీ ఒక నెపంతో విరుచుకుపడే విమర్శ కాదు. ఇది వాస్తవాన్ని వెలికితీసే ఆత్మపరిశీలన కావాలి. కమ్యూనిస్టు పార్టీలు బీసీలను మద్దతుదారులుగా, ఆందోళనల్లో ముందుండే కార్యకర్తలుగా, సంఘర్షణ సమయంలో ప్రాణత్యాగం చేసే పోరాట యోధులుగా మాత్రమే ఉపయోగించుకున్నాయి. కానీ వారికి నాయకత్వ పాత్రలు ఇచ్చే విషయంలో తటస్థతకే గురయ్యాయి. అధిక సంఖ్యలో ఉన్న బీసీ వర్గాలు పార్టీలోకి వచ్చేవరకే తలుపులు తెరిచాయి, నాయకత్వ స్థాయికి వచ్చేందుకు మాత్రం తలుపులు మూసుకున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల చరిత్రను పరిశీలిస్తే, బీసీలకు రాజకీయంగా పెద్దగా ఏమీ దక్కలేదని స్పష్టంగా తెలుస్తుంది. ఇది కేవలం కమ్యూనిస్టుల వైఫల్యమే కాదుదేశవ్యాప్త రాజకీయ వ్యవస్థలోనే బీసీలను పక్కన పెట్టే నైజానికి సంకేతం. కానీ, కమ్యూనిస్టులపట్ల వదిలిపెట్టలేని విమర్శ ఇది. ఎందుకంటే వారు సమానత్వానికి ప్రత్యామ్నాయంగా వచ్చారు, సమాజాన్ని శోషణరహితంగా తీర్చిదిద్దేందుకు ఆశ జ్యోతిగా వెలిగారు. అలాంటి పార్టీలు కూడా శ్రామిక వర్గాల్లో అత్యధికంగా ఉన్న బీసీలను నాయకత్వం నుండి పక్కన పెట్టడమే దురదృష్టకరం. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ పాలనా వ్యవస్థలో అగ్రవర్ణాలు అత్యధిక భాగస్వామ్యం కలిగి ఉన్నారు. బీసీలు మాత్రం పంచాయతీ స్థాయికి పరిమితమయ్యారు.

రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వం, సముచిత ప్రాతినిధ్యం అనే సిద్ధాంతాలు బీసీలకు వర్తించలేదు. మంత్రివర్గాల్లో వారి వాటా, అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్ల పంపిణీ, నామినేటెడ్ పదవుల విషయంలోనూ అవమానం ఎదురైంది. ఉదాహరణకు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన పార్టీల బీసీ అభ్యర్థుల శాతం 12% కంటే తక్కువగా ఉండటం ఇదే విషయం చెబుతుంది.బీసీ కమిషన్‌లు ఏర్పాటు చేసినా అవి సాధికారత కలిగినవిగా ఉండలేదు. మరింతగా, బీసీలను సామాజిక, ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు అన్నివేళలా తక్కువగానే ఉన్నాయి.అత్యంత ఘోరమైన విషయం ఏమిటంటే ఐ- బీసీల ఓటును కావాల్సినంతగా వినియోగించుకుంటూ వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాలు మాత్రం ఏ రాజకీయ పార్టీలు చేయలేదు. వారి సమస్యలపై సంయమితమైన విధానాలు రూపొందించలేదు.

కేంద్రం నుంచి రాష్ట్రాల దాకా పాలకపార్టీలు, ప్రతిపక్షాలు కూడా బీసీల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికల సమయంలో బీసీలపై ప్రతి పార్టీ ప్రేమ ఉప్పొంగుతుంది. ఇటీవల జరిగిన 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చాలా పార్టీలు తమ మేనిఫెస్టోలో బీసీలకు సార్వభౌమ పదవులు, కార్పొరేషన్‌లు, ఆర్థిక ప్యాకేజీలు హామీగా ప్రకటించాయి. కానీ ఎన్నికల ఫలితాల అనంతరం వాటిపై చర్చ కూడా జరగలేదు.ఉదాహరణకి, ఓ పార్టీ మేనిఫెస్టోలో “బీసీ సీఎం” అని ప్రకటించి, గెలిచి వచ్చాక ఆ హామీని నిశ్శబ్దంగా విస్మరించింది. కొన్ని పార్టీలలో బీసీలకు పదవులు ఇస్తామన్న హామీలు ఇవ్వడం జరిగింది కానీ మంత్రివర్గాల్లో స్థానం ఇవ్వడం మరిచారు. కొన్ని పార్టీల మేనిఫెస్టోల్లో బీసీ కార్పొరేషన్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తామన్న హామీలు వాయిదాల పేరుతో ఊహగా మిగిలిపోయాయి.ఈ హామీలు ఓట్లు పొందడానికే గానీ, అమలు చేయడానికే కాదని ప్రజలకు అర్థమవుతోంది. కానీ ప్రతి సారి మరల మాయ మాటలు, హామీలతో మభ్యపెడుతున్నారు.

ఈ పరిస్థితికి కారణాల్లో ముఖ్యమైనది - బీసీల రాజకీయ మౌనం. బీసీ సామాజిక వర్గాలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై చైతన్యంతో పోరాటం చేయకపోవడం, తమ ఓటును విలువైన శక్తిగా ఉపయోగించకపోవడమే.బీసీల్లో ఉన్న సంఘాలు, నేతలు తమ ప్రాధాన్యతను గుర్తించకుండా అధికార పార్టీల దాసోహంగా మారారు. కొన్ని సంఘాలు పార్టీల ఆజ్ఞలను పాటిస్తూ మౌనంగా ఉండడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదు. హైదరాబాదులోని బీసీ కార్పొరేషన్ భవనాన్ని ప్రారంభించడానికే ఐదేళ్లు పట్టిన సందర్భం దీనికి నిదర్శనం.ఈ మౌనం ఓటుకు విలువను తగ్గిస్తుంది. ఓటు వేయడం ఒక పౌర హక్కు మాత్రమే కాదు -అది ఓ సామాజిక దిశానిర్దేశం. బీసీలు తమ ఓటును ఉపయోగించి - నమ్మకంగా ఉన్న పార్టీలను గెలిపిస్తేనే తమ శక్తి తెలిసే అవకాశం ఉంటుంది.ఈ పరిస్థితుల నుంచి బయటపడాలంటే - బీసీలు కొత్త రాజకీయ బాట తీసుకోవాలి. పార్టీల చుట్టూ తిరుగడం మానేయాలి. బీసీ మేధావులు, ఉద్యమకారులు కలిసి బీసీల సమస్యలను పరిష్కరించగల నాయకత్వాన్ని ఎదిగించాలి. బీసీ యువత రాజకీయాల్లోకి రావాలి. సంఘటిత శక్తిని పెంచాలి. తాము కోరుకునే హక్కుల కోసం స్పష్టమైన అజెండాతో రాజకీయంగా లబ్ధి పొందేలా కార్యాచరణ రూపొందించాలి. రాజకీయ విద్య, సామాజిక చైతన్యం, ఐక్యత ఇవే మార్గం.

ప్రత్యేకంగా బీసీ ఓటు బ్యాంకు ఉన్న ప్రాంతాల్లో తమ స్వంత అభ్యర్థులను నిలబెట్టి, గెలిపించే స్థాయికి తీసుకెళ్లాలి. బీసీ బహుజన మహాగఠ్‌బంధన్ లాంటి ప్రయోగాలు దేశం నలుమూలలా ఆవశ్యకత.


ఇప్పుడు దేశ వ్యాప్తంగా, రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో - ఇది బీసీలకు సరైన సమయం. 2025 ఏడాది చివరినాటికి జరిగే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు చైతన్యంతో పాల్గొనాలి.గతంలో మోసం చేసిన పార్టీలను ఖండించాలి. బీసీ నాయకత్వం ఉన్న స్థానిక అభ్యర్థులను గెలిపించి కొత్త శక్తిని నెత్తినెత్తాలి. ఎంపీ, ఎమ్మెల్యే స్థాయిలోనే కాదు - కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, వార్డుసభ్యుల స్థాయిలోనూ బీసీలకు న్యాయం జరగాలి. స్థానిక రాజకీయాలే బీసీల భవిష్యత్తు నిర్ధారించగలవు. ప్రజా సమస్యలను అర్థం చేసుకునే, ప్రజల మధ్య ఉండే నాయకత్వమే సరైన నాయకత్వం. పార్టీలు వంచించినప్పటికీ - ప్రజలు మారితే మార్పు సాధ్యమే. అందుకే ఈసారి బీసీలు చైతన్యంతో ఓటు వేయాలి. వాస్తవికంగా పనిచేసే అభ్యర్థులను గెలిపించాలి. బీసీలు రాజకీయంగా అవమానాలను, అన్యాయాలను ఎదుర్కొంటున్నారు. కానీ ఈ పరిస్థితిని మార్చే శక్తి వారి చేతుల్లోనే ఉంది. హామీల చందాలు, వంచనల చరిత్రను గుర్తుపెట్టుకుని - ఆ పార్టీలు ఎవైనా కావొచ్చు -ఈసారి గుణపాఠం చెప్పాలి. ఇకగతంలో 2010లో అప్పుడు కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా కులాల వారి బీసీ జనాభా లెక్కలు చేయాలని పార్లమెంట్లో బీజేపీ డిమాండ్ చేసింది. బీజేపీ కోరిన అందుకే అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కులాల వారి లెక్కలు తీయాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బీజేపీ మూడవసారి అధికారంలో ఉంది. కావున కులాల వారి లెక్కలు తీయవలసిన బాధ్యత అవసరం. అవశ్యకత ఉంది. సమయం మించిపోలేదు పైగా దీనికి ప్రత్యేక బడ్జెట్ అవసరం లేదు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా జనాభా లెక్కలు వస్తాయి. 01/08/2018 నాడు అప్పటి హెూంశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ జరిపిన హెూంశాఖ ఉన్నత స్థాయి సమావేశంలో జనాభా గణనలో బిసి కులాల వారు లెక్కలు చేయాలని నిర్ణయం కూడా తీసుకున్నారు. రెండవసారి అధికారంలోకి రాగానే ఎందుకు మార్పు వచ్చింది? జనాభా లెక్కలు తీస్తే అణచివేతకు గురైన కులాల వారు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిస్తే వారు తిరగబడి అన్ని రంగాలలో ముఖ్యంగా బడ్జెట్లో, అధికారంలో తమ వాటా తమకు ఇవ్వాలని అడుగుతా రేమో అని పాలక వర్గాలు భయపడుతున్నట్లు కనిపిస్తుంది.అంతే కాదు వేల సంవత్సరాల తమ అగ్ర కులాలకు సేవలు చేస్తున్న వూడ్చే పని, స్కావెంజర్ పని, వంట చేసే పని, బట్టలు ఉతికే వారు. హెయిర్ కటింగ్ చేసే వారు, ఇంటి పని పొలం పనులు చేసే వారు దొరకరని భయపడి జనాభా లెక్కలు తీయడం లేదా!! అలాగే రోజుల తరబడి తమ కాళ్ళపై కష్టపడుతున్న ఈ పేద కులాల వారికి అధికారంలో వాటా ఇస్తే వీరు కలెక్టర్, ఆఫీసర్, ఎమ్మెల్యే, మంత్రులు అయితే తమ పక్కన కూర్చుంటారని భయమా!! అలాగే జనాభా లెక్కలు తేలితే విద్య, ఉద్యోగ, రిజర్వేషన్లు పెంచాలని అలాగే స్థానిక సంస్థలు రిజర్వేష న్లు పెట్టాలని డిమాండ్ బలంగా ముందుకు వస్తుందని భయమా!! భయపడా ల్సిన అవసరం లేదు. కులపరమైన సమాచారాన్ని సేకరించినట్లు అయితే దేశంలో ఆయా కులాల మధ్య ఘర్షణ జరిగే ప్రమాదం ఉందని చెబుతూ ఇన్నేళ్లు కుల జనగణన చేయలేదా? మతపరమైన వివరాలు, భాషాపరమైన వివరాలు ఈ గణాంకంలో సేకరిస్తున్నారు. సమాచారం సేకరిస్తే జరుగుతాయని చెప్పడం హాస్యాస్పదం. ఇది కేవలం ఊహాజనితమైనది. రాజ్యాంగంలోని 15 (4) (5) మరియు 16(4) (5) ప్రకారం బిసి కులాలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెట్టాలనే స్పష్టంగా ఉంది. జనాభా లెక్కలు లేకుండా రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన పెడతారు? రాజ్యాంగంలోని 243 డి(6) ఈ చట్టం పంచాయతీలో ఇతర వెనుకబడిన తరగతులు (ఓబిసిలు) రిజర్వేషన్ కల్పించే చట్టాలను రూపొందించడానికి రాష్ట్ర శాసనసభకు అధికారం ఇస్తుంది. కానీ అది వాటిని తప్ప నిసరి చేయదు. వాటిని అమలు చేయాలా వద్దా అనేది ప్రతి రాష్ట్రం నిర్ణయించుకునే బాధ్యత. 243 టీ (6) ప్రకారం స్థానిక సంస్థతో బీసీలకు రిజర్వేషన్లు పెట్టాలని ఉంది. జనాభా లెక్క లేకుండా రిజర్వేషన్ల శాతం ఎలా నిర్ణయిస్తారు. రాజ్యాం గంలోని 339 ప్రకారం జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేశారు. బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఏ సిఫార్సు చేయాలన్నా జనాభా లెక్కలు కావాలి. రాజ్యాంగం కల్పించిన సదుపాయాలు రక్షణలు రిజర్వేషన్ల కోసం జనాభా లెక్కలు అవసరం. రాజ్యాంగంలో బీసీ కులాల రక్షణకు, అభివఎద్ధికి సంబంధించిన అనేక నిబంధనలు, ఆర్టికల్స్ ఉన్నాయి. వాటిని అమలు చేయాలంటే బిసి కులాల లెక్కలు కావాలి. కోర్టు తీర్పుల ప్రకారం లెక్క తీయాలి, రిజర్వేషన్లు ప్రవేశపెట్టినప్పుడు లేదా రిజర్వేషన్లు పెంచిన ప్రతి సందర్భంలో హైకోర్టు, సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని జనాభా లెక్కలు లేకుండా ప్రతిపాదికన రిజర్వేషన్లు పెడతానని ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి.చట్టపరమైన, పాలనపరమైన, అభివఎద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి కులాలవారి కాలం చేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధి ఉంటే, రాజ్యాంగాన్ని సవరించి ఆర్టికల్ 15(4),16(4), 340 లో ఉన్న వెనుకబడిన తరగతులు అనే పదాన్ని తొలగించి వెనుకబడిన కులాలుగా మార్చి. ఆర్టికల్ 46 లో సోషల్ ఈ అండ్ ఎడ్యుకేషనల్ ఇ బ్యాక్వర్డ్ క్యాస్ట్ అనే వాక్యాన్ని చేర్చి రాజకీయ రిజర్వేషన్లు కూడా కల్పించాలి. ఇక సెక్షన్ 285A అసలు 2018 పంచాయతీరాజ్ చట్టంలో లేదు. సుప్రీంకోర్టు 2018లో 34% రిజర్వేషన్ ను తిరస్కరించడంతో ప్రభుత్వం ఆర్డినెన్స్ 2/2018 తీసింది. ఆరు నెలల గడువు ముగియడంతో 2019లో యాక్ట్ 4 ద్వారా సెక్షన్ 285%ూ% చట్టంగా మారింది. రాజ్యాంగం

లోని ఆర్టికల్ 213(1)(ఏ) ప్రకారం, రాష్ట్రపతి అనుమతి అవస రమైన అంశంపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయలేరు. కాబట్టి, ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ విరుద్ధమయ్యే అవకాశాలు బోలెడు.ఇంద్రా సహానీ కేసు (1992)లో సుప్రీంకోర్టు 50% రిజ ర్వేషన్ పరిమితి విధించింది. ఇదే చరిత్రలో మండల్ కమిషన్ కేసుగా ప్రసిద్ధం. కృష్ణమూర్తి, గవాలి కేసుల్లో ఇదే నియ మాన్ని పునరుద్ఘాటించింది. మరాఠా రిజర్వేషన్ కేసు (2021)లో కోర్టు ఇలా చెప్పింది: ‘50 శాతానికి మించటం అనేది నియమం కాదు. అతీ తమైన పరిస్థితుల్లో మాత్రమే మినహాయింపు.’

ఇప్పుడు దీన్ని మళ్లీ సవరించాలనడం రాజ్యాంగబద్ధంగా బలహీన చర్య. ఎందుకంటే (1) సుప్రీంకోర్టు 50% సీలింగ్ను స్పష్టంగా చెప్పింది (కృష్ణమూర్తి కేసు, 2010) గతంలో చేసిన ఇలాంటి ప్రయత్నాలన్నీ కోర్టులోతిరస్కరించబడ్డాయి. తెలంగాణ ప్రజల మోసం ఇది తప్ప మరొకటి కాదు. మన దేశంలో దేశంలో బీసీలు పశువుల కంటే హీనంగా బ్రతుకుతున్నారు. ఇకప్రభుత్వరంగంలో వెనుకబ డిన కులాలకు కల్పించిన రిజర్వేషన్ మరింత కట్టుదిట్టంగా అమలు చేసే సౌలభ్యం కలుగు తుంది.జానికి కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ సమా నివేశాల్లోనే స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించి, వాటి ఆమోదం కోసం గవర్నర్కు పంపింది. అవింకా ఆయన దగ్గరే పెండింగ్లో ఉన్నాయి. మళ్లీ అదే తరహా బిల్లును ఆర్డినెన్స్ రూపంలో కాంగ్రెస్ తీసుకువస్తే అసలు గవర్నర్ ఆమో దిస్తారా అన్నది ప్రశ్న.2023 ఎన్నికల్లో రాష్ట్రంలో అధి కారం కోసం బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చింది. కర్ణాటక సీఎం సిద్ధరామ య్యతో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ను ఇప్పించింది. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని డబ్బా కొట్టింది. మొత్తం రిజర్వేషన్లు కలిపి 50 శాతం దాటరాదని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా బీసీలను మభ్యపె ట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రిజ ర్వేషన్లకు సంబంధించి రెండు బిల్లులను

అసెంబ్లీలో ఆమోదింపజేసి రాష్ట్రపతికి పంపించి చేతులు దులుపుకొన్నది. ఆ తర్వాత అనేక సార్లు సీఎం రేవంత్రెడ్డి ఢిల్లీకి వెళ్లినా ఒక్కసారి కూడా ప్రధాని మోదీని, రాష్ట్రపతిని బీసీల రిజర్వేషన్లపై అడిగింది లేదు. ప్రతిపక్షాలను ఢిల్లీకి తీసుకెళ్లి కొట్లాడింది లేదు. అటు పార్లమెంట్లో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం బీసీ రిజర్వేషన్లపై ఏనాడూ రాజ్యసభలో మాట్లాడింది లేదు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహ ణకు హైకోర్టు గడువు విధించడంతో కాంగ్రెస్ సర్కారు బీసీ కోటాపై ఆర్డినెన్స్ అంటూ కొత్త డ్రామాకు తెరలేపింది. ఇప్పుడు ఏదో ఒకటి చేయకుంటే బీసీల నుంచి ప్రతిఘటన తప్పదని భావించి ఆ వర్గం వారిని ఏమార్చేందుకు కొత్త పల్లవి అందుకున్నది. బీసీ బిల్లులకు పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం అసాధ్యమని తెలిసి ఆర్డినెన్స్ అంటూ కొత్త పాట పాడు తున్నది. ఆర్డినెన్స్ అనేది చట్టబద్ధంగా నిలబడదని తెలిసీ ఎన్నికల గండం గట్టె క్కేందుకు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తు న్నది. ప్రస్తుతం ఉన్న 32 శాతం కూడా అమలు చేయకుండా మొత్తానికే రిజర్వే షన్లను అటకెక్కించే కుట్రలకు తెగబడు తున్నది.ఇప్పుడు సవరణ ఏమిటి? 1994 చట్టంతో సమానం చేస్తున్నరు. వీళ్లకు ఎట్లా చేయాలో తెలివిలేదు. చట్టం చేసి 9వ షెడ్యూల్లో ఎట్లా కలుపుకోవాలో కూడా లీగల్ ఎక్స్పర్టిజం లేదు. లోకల్ బాడీస్లో బీసీలకు 42 శాతం, ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 9 శాతం మొత్తం 69 శాతం రిజర్వేషన్లు, అట్లనే విద్యా ఉద్యోగాల్లో కూడా అవే రిజర్వేషన్లు అమలు చేస్తామని రెండు సపరేట్ చట్టాలు చేసుకొని ఉభయ సభల్లో బిల్స్ పాస్ చేసుకు న్నరు. ఆర్టికల్ 31 సీ కింద రాష్ట్రపతికి పంపారు సంతోషమే. రాష్ట్రపతికి నేరుగా బిల్లు పంపటా నికి రాష్ట్రాలకు అధి కారం లేదు. రాష్ట్ర ఆమోదం పతి పొందితేనే బిల్లుకు సంపూర్ణ చట్టబద్ధత వస్తుంది. బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపారు. ఒక కాపీ రాష్ట్రప తికి పంపారు. కేంద్రం ఈ బిల్లుపై క్యాబినెట్లో చర్చించి, తెలంగాణ ప్రభుత్వం పంపిన రెండు సపరేట్ బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో పెట్టడానికి అంగీకరిస్తున్నా మని ఆమోదం తెలుపుతూ ఉభయ సభల్లో చర్చకు పెట్టాలి. ఉభయ సభల్లో ఆమోదం పొందితే అప్పుడు బిల్లు రాష్ట్రపతి వద్దకు వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదిస్తే ఆర్టికల్ 31 బీ కింద 9వ షెడ్యూల్లో నోటిఫికేషన్ వస్తుంది. అగో అప్పుడు దానికి సంపూర్ణ చట్టబద్ధత వస్తుంది. దీన్ని ఏ కోర్టులూ కొట్టివేయజాలవు. ఉదాహరణకు.. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకోండి. ఈ రిజర్వేషన్ల లిమిట్ దాటిందని చేస్తున్న వాదనలు తప్పు. వీటికి ఆర్టికల్ 38, 46 కింద రాజ్యాంగ సవరణ అయింది.

కాంగ్రెస్ ఎన్నడూ బీసీలకు అండగా నిలువలేదు. మండల్ నివేదిక అమలు చేస్తే దేశంలో కులతత్వం పెరిగిపోతుందని ఆనాడు రాజీవ్ గాంధీ తెగ బాధపడిపోయారు. కాంగ్రెస్ ఢిల్లీ గద్దె దిగిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయనేది మరువరాదు. ఇప్పుడాయన వారసుడు రాహుల్ నేతృత్వంలో మరోసారి బీసీలకు వెన్నుపోటు పొడిచే ప్రక్రియ దిగ్విజయంగా కొనసాగుతున్నది. తమను అతికష్టం మీద నమ్మి అధికారం అప్పగించిన తెలంగాణలో బీసీలకు వెన్నుపోటు పొడిచి దేశవ్యాప్త కులగణన, రిజర్వేషన్ల గురించి రాహుల్ జపించడం విడ్డూరం. కుప్పిగంతులు, పక్కచూపులు మాని ఇచ్చిన హామీ ప్రకారం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రె స్పై ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు విధించిన గడువులోగా దీన్ని సాధిస్తుందా? లేక ఆ సాంకేతికతల వెనుక దాక్కుని రిజర్వేషన్లను, లేదా ఎన్నికలను దాటవేస్తుందా? అనేది వేచి చూడాల్సిందే.ఇక సమాజంలో మార్పు కోసం, రాజకీయ న్యాయం కోసం బీసీల కోసం ఇది తుది సమరం కావాలి.



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

# క్లౌడ్ స్టోరేజ్ సేఫ్టీ ఎంత

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

నేటి డిజిటల్ యుగంలో, ప్రతి ఒక్కరికీ ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్లు, యాప్ డేటా పుష్కలంగా ఉంటాయి. అయితే, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో పరిమిత స్టోరేజ్ కారణంగా.. ప్రతిదీ ఒకే చోట నిల్వ చేయడం అసాధ్యం. క్లౌడ్ స్టోరేజ్ ఆధునిక, సురక్షితమైన పరిష్కారంగా ఉద్భవించింది. క్లౌడ్ స్టోరేజ్ అంటే మీ డిజిటల్ ఫైల్‌లను ఇంటర్నెట్ ద్వారా రిమోట్ సర్వర్‌లో నిల్వ చేయడం. దీని అర్థం మీ ఫోటోలు, వీడియోలు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో కాకుండా కంపెనీ డేటా సెంటర్‌లో నిల్వ చేయడం. ఈ డేటా సెంటర్ వేలకొద్దీ శక్తివంతమైన కంప్యూటర్లు, సర్వర్‌లతో రూపొందించడం జరిగింది. ఇవి మీ డేటాను సురక్షితంగా ఉంచుతూ 24 గంటలూ పనిచేస్తాయి.మీరు గూగల్ డ్రైవ్, ఐక్లౌడ్, డ్రాప్ బాక్స్ వంటి క్లౌడ్ సేవను ఉపయోగించినప్పుడు, మీ ఫైల్ ఇంటర్నెట్ ద్వారా ఆ కంపెనీ సర్వర్‌లకు వెళుతుంది. అక్కడ, ఫైల్ చిన్న డేటా బ్లాక్‌లుగా విభజించబడి బహుళ సర్వర్‌లలో నిల్వ చేయడం జరుగుతుంది. ఒక సర్వర్ సాంకేతిక వైఫల్యాన్ని ఎదుర్కొంటే, మీ డేటాను మరొక సర్వర్ నుండి సులభంగా తిరిగి పొందగలిగేలా ఇది పని చేస్తుంది. దీనిని డేటా రిడెండెన్సీ అంటారు. తరువాత, మీరు అదే ఫైల్‌ను మళ్ళీ తెరిచినప్పుడు, సిస్టమ్ ఈ డేటా బ్లాక్‌లన్నింటినీ కలిపి మీకు పూర్తి ఫైల్‌ను చూపుతుంది. ఈ మొత్తం ప్రక్రియకు కొన్ని సెకన్లు పడుతుంది. మీ ఫైల్ అక్కడే ఉన్నట్లు, క్లౌడ్‌లో సురక్షితంగా ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.క్లౌడ్ కంపెనీలు తమ సర్వర్లలో నిల్వ చేసిన డేటాను ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీని ఉపయోగించి రక్షిస్తాయి. దీని అర్థం మీ ఫైల్‌లు కోడెడ్ రూపంలో నిల్వ చేయడం జరుగుతుంది. వీటిని తెలియని వారు చదవలేరు. యాక్సెస్ చేయలేరు. లాగిన్ ఆధారాలు, యాక్సెస్ అనుమతులు ఉన్న వినియోగదారులు మాత్రమే ఫైల్‌లను తెరవగలరు. అదనంగా, కంపెనీలు బహుళ-పొర భద్రత, ఫైర్‌వాల్‌లు, సాధారణ బ్యాకప్ వ్యవస్థలను ఉపయోగించి డేటా హ్యాకింగ్ లేదా నష్టం నుండి రక్షించినట్లు నిర్ధారించుకుంటాయి.వేగవంతమైన, నమ్మదగిన సేవలను అందించడానికి క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో తమ డేటా సెంటర్లను నిర్మించారు. ఉదాహరణకు, గూగుల్ అమెరికా, సింగపూర్, ఐర్లాండ్, భారతదేశం వంటి దేశాలలో డేటా సెంటర్లను కలిగి ఉంది. అదేవిధంగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్ కూడా వారి స్వంత విస్తారమైన సర్వర్ నెట్‌వర్క్‌లను కలిగి ఉన్నాయి. ఇవి 24 గంటలూ డేటాను నిల్వ చేసి నిర్వహిస్తాయి.క్లౌడ్ స్టోరేజ్ అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే మీరు మీ పరికరంలో డేటా స్టోరేజ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదు. మీరు మీ ఫైల్‌లను ఎక్కడి నుండైనా యాక్సెస్ చేయవచ్చు. మీరు మీ ఫోన్‌ను పోగొట్టుకున్నా లేదా మీ ల్యాప్‌టాప్ క్రాష్ అయినా, మీ డేటా ఇంటర్నెట్‌లో సురక్షితంగా ఉంటుంది.

# రేవంత్, కొండా మధ్య కాంప్రమైజ్...



**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం నెలకొంది. ఇది చినికి చినికి గాలి వాన లాగా మారింది. ఆ తర్వాత కొండ సురేఖ ప్రైవేట్ ఓఎస్డీ సుమంత్ పై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అతడిని తొలగించింది. అంతేకాదు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ ఫిర్యాదు మేరకు కేసు కూడా నమోదయింది.సిమెంట్ కంపెనీ యాజమాన్యం ఫిర్యాదు మేరకు అతడిని అదుపులో తీసుకోవడానికి వెళ్లిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత ప్రతిఘటించింది. దీంతో పోలీసులు వెనక్కి వెళ్ళక తప్పలేదు. ఇదంతా కూడా మీడియాలో ప్రముఖంగా రావడంతో అధికార పార్టీపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. దీనికి తోడు ఓ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ఓ వ్యక్తి తుపాకీ పట్టి బెదిరించాడని.. డబ్బుల వ్యవహారంలో పంచాయతీ వచ్చిందని సాక్షాత్తు మంత్రి కుమార్తె ఆరోపించడంతో ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితికి ఇది ఒక ఆయుధం లాగా మారింది.మేడారం అభివృద్ధి పనుల విషయంలో ఓ మంత్రి అందులో వేలు పెట్టారని.. దేవదాయ శాఖ మంత్రి కి కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో అభివృద్ధి పనులపై జరుగుతున్న సమీక్షకు సురేఖ హాజరు కాలేదు. మంత్రివర్గ సమావేశానికి కూడా ఆమె దూరంగా ఉన్నారు. దీంతో ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం జరిగింది. దీనికి తోడు సురేఖ ఇంటి వద్ద పోలీసు భద్రతను తగ్గించడంతో పై ఆరోపణలకు మరిత బలం చేకూరింది. ఈ నేపథ్యంలోనే సుస్మిత, సురేఖతో భట్టి విక్రమార్క, మీనాక్షి నటరాజన్ చాలాసేపు మాట్లాడారు. ఆ తర్వాత ఒకరోజు గ్యాప్ తోనే కొండ మురళి, కొండ సురేఖ దంపతులు జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి ఇంటికి వచ్చారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు అక్కడే ఉన్నారు.. సుస్మిత చేసిన వ్యాఖ్యలు పెను దుమారం రేపిన నేపథ్యంలో.. కొండ దంపతులు ముఖ్యమంత్రిని కలవడం చర్చనీయాశంగా మారింది. మరోవైపు కొండ మురళి కూడా ఆ మధ్య విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి పై ఒక్క విమర్శ కూడా చేయలేదు. పైగా తనకు ఎమ్మెల్సీ ఇస్తారని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని.. ముఖ్యమంత్రి మీద తనకు ప్రగాఢమైన నమ్మకం ఉందని మురళి పేర్కొన్నారు. ఈ పరిణామాలు మొత్తం ఇటీవల కాలంలో తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి.జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదంతా చేరడంతో ఒక రకంగా అధికార పార్టీ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నది. నష్ట నివారణ చర్యలలో భాగంగా పార్టీ నాయకత్వం రంగంలోకి దిగడంతో కొండా దంపతులు మెత్తబడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రితో సంధికి ఓకే చెప్పినట్టు సమాచారం. ఫలితంగా దీపావళి రోజు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి మాట్లాడారని.. ఇక వివాదం ముగిసినట్టేనని తెలుస్తోంది.

# కవిత గేమ్ ప్లాన్ ...

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని పార్టీలు రోడ్ల మీదికి వచ్చాయి. తెలంగాణ మొత్తాన్ని శనివారం బందుపెట్టాయి. పెట్రోల్ బంకులు ఓపెన్ చేసిన సరే రాజకీయ పార్టీలు ఊరుకోలేదు. రాళ్లతో, కర్రలతో దాడులు చేశాయి. కాంగ్రెస్ నుంచి మొదలు పెడితే కమ్యూనిస్టుల వరకు అందరు నాయకులు రోడ్లమీదకి వచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గులాబీ పార్టీ, కాంగ్రెస్, కమలం పార్టీ నాయకులు కొన్ని ప్రాంతాలలో పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరస్పరం కొట్టుకున్నారు. బీసీ బంద్ కార్యక్రమాన్ని తమ రాజకీయ ఉనికి కోసం ఉపయోగించుకున్నారు.ఊరందరిది ఒక దారి అయితే.. తనది మరొక దారి అన్నట్టుగా.. బీసీ బంద్ కార్యక్రమంలో జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత సరి కొత్త స్కెచ్ అమలు చేశారు. బీసీ బందులో జాగృతి కార్యకర్తలు విస్తృతంగా పాల్గొన్నారు. కేంద్రానికి, రాష్ట్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం కూడా చేశారు.జాగృతి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమంలో కవిత వేసిన మాస్టర్ ప్లాన్ వర్కౌట్ అయింది. ఎందుకంటే ఆ ఆందోళనలలో కల్వకుంట్ల కవిత పెద్ద కుమారుడు ఆదిత్య రావు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని స్పష్టం చేయకముందే కొడుకును రంగంలోకి దించడం విశేషం. ఆదిత్య రావు విదేశాలలో చదువుకున్నాడు. ఇటీవల ఇండియాకు వచ్చాడు. ఆమధ్య కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్ళినప్పుడు కుటుంబానికి అండగా ఉన్నాడు. పలుమార్లు ఢిల్లీకి వెళ్లి తల్లిని పరామర్శించి వచ్చాడు. ఇప్పుడు ఏకంగా తల్లికి తోడుగా రోడ్డుమీదికి వచ్చాడు. తల్లి రాజకీయ పార్టీని ఏర్పాటు చేయకపోయినప్పటికీ.. తన వంతు బాధ్యతగా జాగృతి సంస్థ తరఫున ఆందోళనలో పాల్గొన్నాడు. వాస్తవానికి జాగృతి కొంతకాలంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పూలే విగ్రహాన్ని అసెంబ్లీ లేదా సచివాలయంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోంది.

# రూ.100 కోట్ల భూమి కబ్జా.. సర్కార్ భూమిపై కన్నేసిన 'కన్నింగ్ బ్రదర్స్'

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

హైదరాబాద్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులు సృష్టించారు. రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా.. టీడీఆర్ రూపంలో రూ.20 కోట్ల నష్టపరిహారం కూడా పొందారు. రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది.హైదరాబాద్ నగరంలోని ఖాజాగూడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి ముగ్గురు అన్నదమ్ములు నకిలీ రికార్డులను సృష్టించి.. ఏకంగా రూ.100 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా నష్టపరిహారం కింద టీడీఆర్ (బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కులు) కూడా పొందిన భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ భూ ఆక్రమణ కుట్ర ఖాజాగూడలోని సర్వే నంబర్ 25, 27 లను కేంద్రంగా జరిగింది. సర్వే నం. 25లో సిరిగాని మల్లయ్యకు చెందిన 2.23 ఎకరాల (103 గుంటలు) పట్టా భూమిని 1990లో కర్ణకోట చంద్రమ్మ కొనుగోలు చేశారు. 2000 సంవత్సరంలో చంద్రమ్మ, ఆమె కుమారులు గోపాల్, శంకర్, అనంతరాజు ఆ స్థలాన్ని ఒక స్థిరాస్తి సంస్థకు విక్రయించారు.అయితే.. ఆ స్థలానికి పక్కనే ఉన్న సర్వే నం. 27లో ఉన్న ప్రభుత్వ భూమిపై కన్నేసిన కర్ణకోట సోదరులు, తాము విక్రయించిన భూమి పరిమాణానికి సరిసమానంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని తమ పేరుతో ఉన్నట్టుగా నకిలీ




రికార్డులు సృష్టించారు. ఆ నకిలీ రికార్డులను ఉపయోగించి 2006లో ఆ స్థలాన్ని పీపీఆర్ యాదవ్, పీవీ రమణ యాదవ్, పీఎన్‌వీ వంశీధర్, ఎస్‌వీ సంజీవ రెడ్డిలకు విక్రయించారు. ఆ తర్వాత అందులోని కొంత భాగాన్ని (51 గుంటలు) వంశీధర్, సంజీవరెడ్డిల నుంచి తిరిగి ఆ ముగ్గురు సోదరులు కొనుగోలు చేశారు.ఆక్రమణదారుల దుశ్చర్య ఇక్కడితో ఆగలేదు. ఖాజాగూడ చెరువు నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు అభివృద్ధి చేసిన 100 అడుగుల లింకు రోడ్డు ఈ ప్రభుత్వ భూమి మీదుగా వెళ్లింది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా తీసుకుని కర్ణకోట సోదరులు తమ ఆధీనంలో ఉన్నట్లు సృష్టించిన ఈ ప్రభుత్వ భూమికి నష్టపరిహారం డిమాండ్ చేశారు. బల్దియా (జీహెచ్ఎంసీ) అధికారులు లింకు డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే వారికి అనుకూలంగా వ్యవహరించి 2,611 గజాల స్థలానికి దాదాపు రూ. 20 కోట్ల విలువైన టీడీఆర్‌ను మంజూరు చేశారు. రోడ్డు కోసం ఇచ్చిన భూమి మినహా, సర్వే నం. 27లో ఇంకా సుమారు 30 గుంటల ప్రభుత్వ భూమి మిగిలి ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఈ ఆక్రమణదారులు 2021లో ఈ భూమిని బ్లూ ఐరిష్ అనే సంస్థకు అప్పగించి అభివృద్ధి ఒప్పందం చేసుకున్నారు. తాజాగా ఈ నెల 1వ తేదీన కర్ణకోట సోదరులు, బ్లూ ఐరిష్ సంస్థ తిరిగి ఈ స్థలాన్ని బీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించాయి. ఆ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ వెంటనే రేకులతో కంచె ఏర్పాటు చేసి లోపల గదులు కూడా నిర్మించి పూర్తిస్థాయి కబ్జాకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ అక్రమాలపై ప్రభుత్వం, సంబంధిత రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# హైదరాబాద్‌లో మారుతున్న ఐటీ స్వరూపం

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

హైదరాబాద్‌లోని ఐటీ రంగంలో స్వర్ణయుగం ముగిసి, ఒత్తిడి పెరిగింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, కృత్రిమ మేధస్సు రాకతో ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి ఏర్పడ్డాయి. టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు కూడా ఖర్చులను తగ్గించుకోవడానికి.. ఏఐ లో పెట్టుబడులు పెంచడానికి ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ పరిస్థితిలో నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోనిదే ఉద్యోగ భద్రత కష్టమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం వరకు.. హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగుల జీవితం ఒక సుస్థిర స్వర్ణయుగంలా ఉండేది. వారానికి ఐదు రోజులు మాత్రమే పని.. భారీ వేతనాలు.. తరచూ బోనస్‌లు, వేతన పెరుగుదల వంటి అద్భుత అవకాశాలు ఉండేవి. కంపెనీలు మారితే చాలు, జీతాలు ఆకాశాన్ని తాకేవి. వివాహ సంబంధాల కోసం ఐటీ ఉద్యోగుల వెనుక క్యూ కట్టేవారు. కానీ.. ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది.మారుతున్న ఆర్థిక పరిస్థితులు , సాంకేతిక సేవలకు తగ్గిన గిరాకీ కారణంగా, హైదరాబాద్ ఐటీ పరిశ్రమ కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగాల తొలగింపులు, కొత్త నియామకాల లేమి వంటి సవాళ్లు ఉద్యోగులలో భయాన్ని పెంచుతున్నాయి. కోర్ ఇంజనీరింగ్ విభాగాలలో డిమాండ్ తగ్గడంతో.. బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో



సాఫ్ట్‌వేర్ రంగం వైపు మళ్లుతున్నారు. నైపుణ్యాలు లేకపోయినా, కోర్సులు చదివే వారి సంఖ్య పెరుగుతున్నా.. అందుకు తగ్గ ఉద్యోగాలు మార్కెట్‌లో లేకపోవడంతో హైదరాబాద్‌లో నిరుద్యోగం పెరిగి, యువతలో నిరాశ ఆవహిస్తోంది. సాంప్రదాయకంగా హైదరాబాద్ స్థిరమైన ఉద్యోగాలకు కేంద్రంగా ఉండేది. కానీ.. ప్రస్తుత అనిశ్చిత వాతావరణం ఉద్యోగుల భద్రతను ప్రశ్నిస్తుందనే చెప్పాలి. ఎంతో మంది బిక్కుబిక్కుబంటూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఐటీ ఉద్యోగుల భవిష్యత్తుకు పెద్ద సవాలుగా కృత్రిమ మేధస్సు మారుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఏఐ రాకతో, మానవ శ్రమతో చేసే పనులు ఆటోమేషన్‌కు గురవుతున్నాయి. దీనివల్ల నైపుణ్యం లేనివారు.. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకోని ఎంతటి అనుభవం ఉన్న ఉద్యోగి అయినా ఉద్యోగం కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది.దేశంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థల్లో ఒకటైన టీసీఎస్ సైతం, ఆటోమేషన్ యుగానికి మారలేని ఉద్యోగులను వెనక్కి పంపిస్తోంది. ప్రపంచ దిగ్గజ సంస్థలు అయిన గూగుల్ వంటివి కూడా ఖర్చులు తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించడం అనేది, తమ పెట్టుబడులను కృత్రిమ మేధస్సు వంటి అత్యంత కీలకంగా భావించే రంగాలకు తరలించడానికి చేపట్టిన వ్యూహాత్మక పునర్నిర్మాణంగా చెప్పుకోవచ్చు. డేటా విశ్లేషణ, పాత ప్లాట్‌ఫామ్ డిజైన్ వంటి సాంప్రదాయ ఉద్యోగాలు వేగంగా ఆటోమేషన్ అవుతున్నాయి. కాబట్టి.. ప్రస్తుతం ఉద్యోగులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా ఆగ్రహజ్వాలలు

## సంస్కరణల పేరుతో సంక్షోభంలోకి..

**వాషింగ్టన్ అక్టోబరు 21, ( వెలుతురు)**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపటి పది నెలలు కావస్తోంది. ట్రంప్ 2.0 పాలనలో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ వివాదాస్పదమవుతున్నాయి. అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. వాటిని సాకారం చేసేందుకు తన పరిధి మించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇటు అమెరికన్లు.. అటు ప్రపంచ దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. దేశ రాజకీయ దిశను ఒక్కసారిగా మార్చుతున్నాయి. ప్రధానంగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల వరద, పరిపాలనా సంస్కరణల పేరిట జరుగుతున్న భారీ ఉద్యోగాల తొలగింపులు, వలస విధానాల్లో కఠిన మార్పులు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రగిలించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్‌పై అమెరికాలోనే తిరుగుబాటు మొదలైంది. అక్టోబర్ 18న దేశవ్యాప్తంగా 'నో కింగ్స్' పేరుతో జరిగిన భారీ నిరసనలు, అమెరికా ప్రజాస్వామ్యంలో ప్రజల అసహనానికి ప్రతిబింబంగా నిలిచాయి. 50 రాష్ట్రాల్లో సుమారు 2,500 ప్రదేశాల్లో జరిగిన ఈ ఆందోళనల్లో విస్తార ప్రజాభాగస్వామ్యం కనిపించింది.ట్రంప్ నిర్వహిస్తున్న పరిపాలన పునర్వ్యవస్థీకరణలో సామాజిక, లైంగిక, వలస అంశాలు ప్రధానాస్థానంలో నిలిచాయి. ట్రాన్స్ జెండర్ రక్షణల సడలింపులు, పౌరసత్వ నియమాల కొత్త ముసాయిదాలు, వలసదారుల సోదాలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'డోజ్' కమిటీ చర్యల ఫలితంగానే వేలాది ప్రభుత్వ ఉద్యోగులు తొలగించబడ్డారని



మీడియా వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి పరిణామాలు సామాజిక ఆందోళనలకు కారణమవగా, నిరసనకారులను అడ్డుకునేందుకు జాతీయ బలగాలను రాష్ట్రాల్లో మోహరించడం విమర్శలకు దారితీసింది. ఇది ట్రంప్ నియంత్రణశైలిని 'నిరంకుశ పాలన'గా పేర్కొనడానికి నిరసనకారులకు మరింత బలం ఇచ్చింది.జూన్ నెలలో వాషింగ్టన్‌లో జరిగిన సైనిక పరేడ్ నేపథ్యంతో ట్రంప్ విధానాలకు వ్యతిరేక నిరసనలు మరింత పెరిగాయి. లక్షలాది మంది రోడ్లపైకి వచ్చి 'ప్రజాస్వామ్యంలో రాజులు లేరు' అనే నినాదంతో గళమెత్తారు. సెనెట్ నేత చక్ షూమర్, కాంగ్రెస్ సభ్యుడు బెర్నీ సాండెర్స్‌లతోపాటు పలువురు రాజకీయనాయకులు, కార్యకర్తలు ఆందోళనల్లో పాల్గొన్నారు. ఈ ఉద్యమం కేవలం పార్టీ పరిమితికి మించి, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంగా మారింది.ఇదిలా ఉంటే మూడు వారాలుగా ప్రభుత్వ షట్‌డౌన్ కొనసాగుతోంది. అనేక శాఖలు మూతపడడం, లక్షలమంది ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బందులు పడటం దేశవ్యాప్తంగా అసహనాన్ని పెంచింది. పరిపాలన స్థబ్దతను ప్రజలు ట్రంప్ విధానాల నేరుగా ఫలితమని భావిస్తున్నారు. ఇదే అసంతృప్తి 'నో కింగ్స్' నిరసనలను మరింత వ్యాప్తి చేయడానికి దోహదమైంది.వైట్ హౌస్ ఎన్నడూ లేని విధంగా రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోంది. రిపబ్లికన్ మద్దతుదారులు నిరసనకారులను 'అమెరికా వ్యతిరేక వర్గాలు'గా అభివర్ణిస్తుండగా, అధ్యక్షుడు ట్రంప్ మాత్రం నేను రాజును కాదు, ఎన్నికైన నాయకుణ్ని మాత్రమే' అని వ్యాఖ్యానించారు. అయితే ఈ వ్యాఖ్య నిరసనలను ఆపలేకపోయింది. పలురాష్ట్ర గవర్నర్లు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ జాతీయ బలగాలను సిద్ధంగా ఉంచారు. నిరసనకారుల పంచిన ఆన్‌లైన్ పత్రికలలో, అమెరికా రాజ్యాంగ విలువలను కాపాడటం తమ ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.ప్రస్తుతం అమెరికా 'ప్రజాస్వామ్యం వర్సెస్ వ్యక్తి ఆధిపత్యం' అనే చర్చలో చిక్కుకుపోయినదని విశ్లేషకులు చెబుతున్నారు. ట్రంప్ సంస్కరణలు ఎక్కువగా వ్యక్తిస్వేచ్ఛల ఖాతాలో భారం పెడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'నో కింగ్స్' ఉద్యమం తాత్కాలిక నిరసనకాక, ప్రజా స్వరాన్ని మళ్లీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నంగా కనిపిస్తోంది.

# మల్లారెడ్డిని మించిపోయిన కోడలు

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

వెనుకటి కాలంలో రాజకీయ నాయకుల వారసులు అంతగా కనిపించేవారు కాదు. ఒక నాయకుడు తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా ముగిస్తే వారసులు తెర పైకి వచ్చేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారి పోయింది. రాజకీయ నాయకులు రాజకీయాన్ని ఒక వారసత్వ వ్యవస్థగా మార్చుతున్నారు. దీంతో నాయకులు ఉండగానే.. వారి వారసులు తెరపైకి వస్తున్నారు. రాజకీయాలను చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో కుటుంబ పార్టీలు అధికంగా ఉండడం వల్ల రాజకీయం అనేది వారసత్వంగా మారిపోయింది. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలో కూడా కుటుంబ వ్యవస్థ కొనసాగుతూ విశేషం.తెలుగు నాట కుటుంబ పార్టీలు అధికంగా ఉన్నాయని చెప్పుకున్నాం కదా.. ఆ కుటుంబ పార్టీలలో తామరతంపరగా నాయకులు వస్తూనే ఉన్నారు. కొంతమంది రాజకీయాలలో ఉండగానే.. మిగతా వారు తమ బెర్త్ కన్ఫాం చేసుకుంటున్నారు. అంతేకాదు



రకరకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు ఆ పని మాజీ మంత్రి మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి చేస్తున్నారు.ప్రీతి రెడ్డి ఉన్నత విద్యావంతురాలు. మల్లా రెడ్డి ఏర్పాటుచేసిన విద్యాసంస్థలను ఆమె పర్యవేక్షిస్తున్నారు.. విద్యా సంస్థలను పర్య వేక్షిస్తూనే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమె యాక్టివ్ గా ఉంటారు. తనకు సంబంధించిన అన్ని విషయాలను అందులో పంచుకుంటారు. తాజాగా ప్రీతి రెడ్డి కి సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ వీడియోలో ప్రీతి రెడ్డి తన స్థాయిని మర్చి పోయారు. సరదాగా నృత్యాలు చేశారు. మల్లా రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులతో ఉత్సాహంగా డ్యాన్సులు వేశారు. ఆమె డాన్సులు వేస్తున్న దృశ్యాలను మల్లా రెడ్డి ఆసక్తిగా గమనించారు. తన కోడలు తనను మించిపోయిందని ముసి ముసి నవ్వులు నవ్వారు.ప్రీతి రెడ్డి కేవలం విద్యాసంస్థల పర్యవేక్షకురాలు మాత్రమే కాదు.. సామాజిక మాధ్యమాలలో చురుకుగా ఉంటారు. అంతకుమించి రాజకీయాలలో కూడా ప్రవేశించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆ మధ్య ఆమె భారతీయ జనతా పార్టీలో చేరుతారని ప్రచారం జరిగింది. అంతే కాదు బోనాల పండగ సందర్భంగా ఆమె పేరుతో ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటయ్యాయి..ఓ కార్య కర్త ఇంటికి ఆమె భోజనానికి వెళ్ళారు. ఆ సమయంలో బండి సంజయ్ కూడా అక్కడికి వచ్చారని ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ తర్వాత ఆమె బీజేపీ లో చేరతారని ప్రచారం జరిగినప్పటికీ..అది ప్రచారం మాదిరిగానే మిగిలి పోయింది.

# ఒక్కో షాపుకు 400 దరఖాస్తులు

- 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు



**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**

తెలంగాణ రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్స్ కోసం దరఖాస్తుదారులు పోటెత్తడంతో ఎక్సైజ్ శాఖకు ఊహించని ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం రెండు వేల ఆరు వందల ఇరవై మద్యం దుకాణాల కోసం 89,344 దరఖాస్తులు అందినట్లు అధికారులు ఆదివారం నాడు అధికారికంగా ప్రకటించారు. నిజానికి.. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నాటికే ముగియాల్సి ఉంది. ఆఖరు రోజున బీసీ రిజర్వేషన్ల కోసం ఓబిసి జేఏసీ బంద్‌కు పిలుపునివ్వడంతో.. దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గడువును పొడిగించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. గత సంవత్సరంలో కూడా చివరి రోజున దాదాపు యాభై వేల దరఖాస్తులు వచ్చిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్.. దరఖాస్తు గడువును ఈ నెల అక్టోబర్ 23వ తేదీ వరకు పెంచుతున్నట్లు తెలియజేశారు. మద్యం దుకాణాల నిర్వాహకుల ఎంపిక ఈ నెల అక్టోబర్ 27వ తేదీన లాటరీ పద్ధతిలో జరుగుతుందని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిధిలోని మద్యం దుకాణాలకు విపరీతమైన గిరాకీ కనిపించింది. నగరంలోని ఆరు వందల పదిహేను దుకాణాల కోసం ఏకంగా ముప్పై ఒక్క వేల ఐదు వందల ముప్పై నాలుగు దరఖాస్తులు వచ్చాయి. శంషాబాద్ డివిజన్‌లో 100 దుకాణాలకు 8110 దరఖాస్తులు, సరూర్ నగర్ డివిజన్‌లో 134 దుకాణాలకు ఏడు వేల ఐదు వందల తొంభై ఐదు దరఖాస్తులు అందాయి. ఇక ఖమ్మం, నల్గొండ, సంగారెడ్డి వంటి జిల్లా డివిజన్లలో కూడా ప్రతి దుకాణానికి సగటున ఇరవై ఐదు నుండి నలభై వరకు దరఖాస్తులు రావడం, ఈ వ్యాపారంలో ఉన్న అపారమైన లాభదాయకతను స్పష్టం చేస్తోంది. ఈ భారీ సంఖ్యలో అందిన దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి రుసుముల రూపంలో వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.

# మరో ఉప ఎన్నికల వేడి

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**




హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంది. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు చేరడం రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన దానం నాగేందర్ అనర్హత వేటుపై విచారణ జరుగుతుండగా,, ఈ నిర్ణయం కొత్త వివాదాలకు తెరలేపింది. ఇది ఖైరతాబాద్‌లో మరో ఉప ఎన్నికకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక జరగనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించగా.. నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గడగడపకు వెళుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ 40 మంది అగ్ర నాయకులతో కూడిన ఈ జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా మంత్రులు ఉన్నారు. సీనియర్ నేతలైన జానారెడ్డి, రేణుకా చౌదరి, సంపత్ కుమార్, రాములు నాయక్, అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి, వీ. హన్మంతరావు, అజారుద్దీన్, విజయశాంతి, బాబా ఫసీయుద్దీన్ వంటి ప్రముఖులకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఈ బృందం జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయనుంది. అయితే ఈ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఒక పేరు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. దానం నాగేందర్ పేరును కూడా కాంగ్రెస్ పార్టీ తమ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించడం చర్చనీయాశంగా మారింది. దానం నాగేందర్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి.. పార్టీ ఫిరాయించి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లోనూ సికింద్రాబాద్ నుంచి హస్తం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ ఇప్పటికే దానం నాగేందర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ చేపట్టారు. బీఆర్ఎస్ ఈ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా దానం నాగేందర్ పేరును స్టార్ క్యాంపెయినర్‌గా చేర్చడం ద్వారా 'ఫిరాయింపుల వివాదం' మరోసారి తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం ద్వారా దానం నాగేందర్ అనర్హత వేటుకు గురైతే.. ఖైరతాబాద్ నియోజకవర్గానికి మరో ఉప ఎన్నికకు కూడా కాంగ్రెస్ సిద్ధమేనని పరోక్షంగా హింట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ ఉప ఎన్నిక ప్రచారంలో దానం నాగేందర్ పాత్ర.. ఫిరాయింపుల అంశాన్ని మరింత వేడెక్కించే అవకాశం ఉంది

# పతంగుల గోదామ్ లో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ అక్టోబరు 21, ( వెలుతురు)**

మంగళహాట్ పోలీస్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ పోలీస్టేషన్ సమీపంలో పతంగుల తయారీ గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గోదాంలో పెద్ద మొత్తంలో పతంగులు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. పొగలు కమ్మేయడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న మంగళహాట్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అదృష్టవశాత్తూ ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.



# బీసీ ఉద్యమానికి అండగా... వ్యూహం రచిస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**




తెలంగాణ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఎందుకంటే.. ఆ పార్టీ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన పార్టీ. అయితే.. అప్పటి పేరు తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్). ఇప్పుడది బీఆర్ఎస్. స్వరాష్ట్ర సాధన కోసం పార్టీ ప్రజలను ముందుండి నడిపించింది. చివరకు ప్రజల కలలు నెరవేరి స్వరాష్ట్ర కల సాకారమైంది. ఆ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి అప్రతిహతంగా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కొన్నా ళ్లు ఆటుపోట్లు ఎదుర్కొన్న గులాబీ శ్రేణు లు తాజాగా బీసీ కోటా ఉద్యమం తెరమీదకు వచ్చిన తర్వాత మళ్లీ పుంజుకునే ప్రయత్నాలు చేస్తున్నది. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం చేస్తున్న ఉద్యమంలో ముఖ్యభూమిక పోషించి వచ్చే ఎన్నికల్లో విజ యానికి బాటలు వేసుకునేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థుల సమస్యలు, కోల్పోతున్న నదీ జలాల హక్కుల వైఫల్యాలను తిరిగి ప్రజలకు వివరించాలని, తద్వారా మళ్లీ ప్రజల మద్దతు కూడగట్టే దిశగా అడుగులు వేస్తున్నది. కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా ఉద్యమాల రూపంలో తిరిగి ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణను రూపొందిస్తుంది. తద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాలని చూస్తున్నది. నాడు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం నాటి టీఆర్ఎస్ (ప్రసుతం బీఆర్ఎస్) ఆవిర్భావానికి కారణమైంది. ప్రజల ఆశ లు, ఆత్మగౌరవం, స్వపరిపాలన అనే నినాదాలతో ప్రారంభమైన ఆ ఉద్యమం ఒక పార్టీని మాత్రమే కాకుండా, ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బీఆర్ఎస్ అధికారానికి దూరమైనా, ప్రజాఉద్యమాల ద్వారా మళ్లీ ప్రజల నాడిని తాకే ప్రయత్నం చేస్తోంది. దానికి బీసీ ఉద్య మం వేదిక కానున్నది. బీసీ ఉద్యమం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యాన్ని తీసుకొస్తున్నది. రిజర్వేషన్, ప్రాతినిధ్యం, కుల గణన వంటి అంశాలపై బీసీ వర్గాల్లో పెరుగుతున్న అసంతృప్తి ఒక కొత్త సామాజిక శక్తిగా రూపుదిద్దుకుంటోంది. ఈ పరిణామాలను సానుకూల దిశగా మల్చుచుకునే అవకాశం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వచ్చింది. గతంలో ఉద్యమాలను ముందుండి నడిపించిన అనుభవం బీఆర్ఎస్ పార్టీకి ఒక మార్గదర్శకంలా ఉపయోగపడుతుంది. నాడు తెలంగాణ కోసం చేసిన పోరాటం ద్వారా రాష్ట్ర ప్రజలను బీఆర్ఎస్ ఏకం చేసింది. ఇప్పుడు బీసీల హక్కుల కోసం ఉద్యమం కూడా అదే వైఖరిని అవలంబించనున్నది. సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు చేస్తామని 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారం చేపట్టాక బీసీ కోటా అమలుకు బిల్లు చేసింది. ఆ చట్ట సవరణ చేయడంలో బీజేపీ నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నది. కోటా అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని బీసీలు భావిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో గందరగోళం, నిబంధనల అమలులో తడబాటు, రాజకీయ ప్రాతినిధ్యంలో నిర్లక్ష్యం.. బీసీ వర్గాల్లో తీవ్రమైన అసంతృప్తి వచ్చింది. ఆ రెండు పార్టీలకు ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా తనకు అనుకూలంగా మార్చుకుంటున్నది. మళ్లీ రాజకీయంగా పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షాల వైఫల్యాన్ని పరిగణనలోకి తీసుకుని బీసీ వర్గాల అసంతృప్తిని మద్దతుగా మార్చడం, ప్రజా సమస్యలను తన ప్రత్యేక గుర్తింపుగా ప్రజల ముందుకు తీసుకురావడమే ప్రధాన వ్యూహంగా అడుగులు వేస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేదనే అభిప్రాయం ప్రజానీకంలో ఉంది. ఈ అభిప్రాయం బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతున్నది. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల అమలుకు పలు ప్రయత్నాలు చేసింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపింది. తర్వాత పరిణామాల్లో కోటా అమలు పెండింగ్‌లో పడింది. ఆ పార్టీ మొదటి నుంచీ బీసీలకు ప్రాధాన్యమిస్తూ వస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాతినిధ్యం కల్పించడం, బీసీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం వంటి నిర్ణయాలు బీసీల్లో ఆ పార్టీకి విశ్వసనీయతను పెంచాయి. బీసీ రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చాక రాష్ట్రంలో మరోసారి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కులగణన, రిజర్వేషన్ పరిమితులు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై అసంతృప్తి నేపథ్యంలో బీసీ సమాజం తిరిగి బీఆర్ఎస్ వైపు చూడే అవకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కొత్త ఆయుధాలుగా మార్చుకునే సూచనలు కనిపిస్తున్నాయి. గతంలో బీసీలకు ప్రత్యేక గుర్తింపు, పథకాలు, రాజకీయ అవకాశాలు ఇచ్చిన పార్టీగా బీఆర్ఎస్ తన బలాన్ని మళ్లీ గుర్తు చేయాలనే యత్నంలో ఉంది. బీసీ ఉద్యమం ఇప్పుడు కేవలం సామాజిక డిమాండ్ మాత్రమే కాకుండా బీఆర్ఎస్ రాజకీయ పునరుద్ధరణకు దారితీయగల అవకాశంగా మారింది. ఈ అవకాశాన్ని సరిగ్గా వినియోగించుకుంటే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం వస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుతెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రస్తుతం ఒక స్పష్టమైన వ్యూహాన్ని ప్రదర్శిస్తున్నది. రాష్ట్ర మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. కేవలం ఎన్నికల సమయం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకుని, పరిష్కారానికి గళమెత్తడం, సామాజిక ఉద్యమాలను పార్టీ బలంగా మార్చుకునే దిశగా అడుగులు వేస్తున్నది. ప్రజల ఆవేదనను సానుకూలంగా మార్చుకుంటూ మళ్లీ ప్రజల మద్దతు పొందే అవకాశాన్ని పెంచే ప్రయత్నం చేస్తుంది. దీంతోపాటు పాలక పక్షాల వైఖరి, ప్రభుత్వ నిర్లక్ష్యం, అన్ని వర్గాల అసంతృప్తి బీఆర్ఎస్‌కు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతున్నాయి. ప్రజాఉద్యమాల నుంచి వచ్చిన సామాజిక చైతన్యాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని, కేడర్‌ను ఉత్సాహపరిచి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు గులాబీ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

# ట్రెండ్ సెట్ చేస్తున్న ప్రభుత్వ బడి

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**



తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల రాష్ట్రంలోనే తొలి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటోంది. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన, సెమీ రెసిడెన్షియల్ సౌకర్యాలతో ఈ పాఠశాల అంతర్జాతీయ స్థాయిని తలపిస్తోంది. ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో ఇక్కడ చేరడం విశేషం. తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచాలనే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ ' (టీపీఎస్) గా రూపుదిద్దుకుంటున్న ఈ పాఠశాల నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే ప్రాంగణంలో పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమంలో బోధన అందిస్తూ ఇంటర్నేషనల్ స్కూల్‌ను తలపిస్తోంది. ప్రతి మండలంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను టీపీఎస్‌లుగా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా.. పైలట్ ప్రాజెక్టు కింద రంగారెడ్డి జిల్లాలో ఆరుట్ల, మంచాల పాఠశాలలను. నాగర్‌కర్నూల్ జిల్లాలో వంగూరు, పోల్కమ్‌పల్లి హైస్కూళ్లను ఎంపిక చేశారు. ఆరుట్ల పాఠశాల అభివృద్ధికి సోషల్ డెమోక్రటిక్ ఫోరమ్ (ఎస్‌డీఎఫ్) నుంచి దాదాపు రూ.3 కోట్లు విరాళంగా అందగా.. ఆ నిధులతో దాదాపు ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు సెమీ రెసిడెన్షియల్ తరహాలో పనిచేస్తాయి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తారు. నర్సరీలో చేరిన విద్యార్థులు పదో తరగతి లేదా ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఇతర గ్రామాల విద్యార్థుల కోసం బస్సులు, నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇస్తారు. సైన్స్, గణితం, ఆంగ్ల ల్యాబ్‌లు, అంతర్జాతీయ స్థాయి పాఠశాలల్లో ఉండే అన్ని సౌకర్యాలు ఇక్కడ కల్పిస్తున్నారు. ప్రీ ప్రైమరీ చిన్నారులకు ప్రత్యేక క్రీడా స్థలం ఏర్పాటు చేశారు. గత ఏడాది వరకు కేవలం 760 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాంగణంలో.. టీపీఎస్ ప్రకటన ప్రభావంతో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థుల సంఖ్య దాదాపు 1,600కి పెరిగింది. కొత్తగా చేరిన వారిలో 80 శాతానికి పైగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే కావడం విశేషం. సుమారు 80 మంది ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కూడా ఇక్కడే చేరారు. ప్రస్తుతం మూడు బస్సులు కొనుగోలు చేయగా.. మరికొన్ని సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టీపీఎస్‌లను తీర్చిదిద్దే బాధ్యతను ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌కు అప్పగించగా.. కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఆరుట్ల పాఠశాలకు రూ.9.86 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదు. ఉపాధి హామీ పథకం కింద కేవలం రూ.కోటి మాత్రమే విడుదలైంది. ప్రభుత్వం త్వరగా నిధులు విడుదల చేస్తే డైనింగ్ హాలు, అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయవచ్చని పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరుతున్నారు. మిగిలిన మూడు పైలట్ పాఠశాలల నిర్మాణానికి కూడా ఆర్కిటెక్ట్‌లు డిజైన్లు రూపొందిస్తున్నారు.



# సీఎంగా ఆయనకే మద్దతు

## కానీ...స్థానిక ఎన్నికల్లో మాత్రం..

**హైదరాబాద్, అక్టోబరు 21, ( వెలుతురు)**



బిసి రిజర్వేషన్ల ఖరారు కాకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఆగిపోయాయి. కానీ తెలంగాణ రాజకీయాలు మాత్రం హాట్ హాట్ గా సాగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు. ఈ నియోజకవర్గంలో మొన్నటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ అనారోగ్యం వల్ల కన్నుమూశారు. దీంతో ఈ నియోజకవర్గంలో అనివార్యంగా ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉపఎన్నిక అటు భారత రాష్ట్ర సమితికి.. ఇటు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ గా నిలిచింది. దీంతో రెండు పార్టీలు హోరా హోరీగా పోరాడుతున్నాయి. బిజెపి తన అభ్యర్థిని పోటీలో నిలిపినప్పటికీ.. ప్రధాన పోరు మాత్రం కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలోనే ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. గులాబీ పార్టీ తన అభ్యర్థిగా మాగంటి సునీతను రంగంలో నిలిపింది. కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను పోటీలో ఉంచింది. ఈ రెండు పార్టీలు గెలుపును అత్యంత సవాల్ గా తీసుకున్న నేపథ్యంలో పోటీ హోరా హోరిగా సాగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలు ప్రచారాన్ని వేగవంతం చేశాయి. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ పోటీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలను ఏప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన గెలుపుపై బలమైన నమ్మకంతో ఉన్నారు. నవీన్ యాదవ్ కు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ మద్దతు పలికారు. దీంతో గెలుపు తనదేనని నవీన్ యాదవ్ చెబుతున్నారు. గెలుపు, ఓటములు విషయం పక్కన పెడితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితి ఎలా ఉంది? అక్కడి ఓటర్లు ఏమనుకుంటున్నారు.. ఎవరు గెలిచే అవకాశం ఉంది.. ఈ అంశాలపై ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ అనే సంస్థ ఒక సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎవరు ఉండాలనే అంశంపై ప్రజలను అభిప్రాయం కోరితే 33.35% ఉంది సునీతకు జై కొట్టారు. నవీన్ యాదవ్ కు ఓటు వేస్తామని 49.55 శాతమంది చెప్పారు.. 12.5 శాతం మంది తెలియదు, చెప్పలేము అనే సమాధానం వెల్లడించారు..పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అనే అంశాలను ప్రస్తావిస్తే.. రేవంత్ రెడ్డికి అనుకూలంగా 19.79 శాతం మంది, కెసిఆర్ కు అనుకూలంగా 67.70 శాతం మంది సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమని 12.5 శాత మంది సమాధానం చెప్పారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఎవరికి ఉందనే ప్రశ్నకు.. కాంగ్రెస్ పార్టీకి 18.75 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు.. గులాబీ పార్టీకి అనుకూలంగా 32.44 శాతం మంది, బిజెపికి 3.12 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు. తెలియదు, చెప్పలేమనే సమాధానాన్ని 12.5 మంది చెప్పారు..తెలంగాణ రాష్ట్రంలో తదుపరి ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలనే ప్రశ్నకు రేవంత్ రెడ్డికి అనుకూలంగా 20.3 శాతం మంది, కెసిఆర్ కు 66.66 శాతం మంది, బండి సంజయ్ కి 7.29 శాతం మంది, కిషన్ రెడ్డికి అనుకూలంగా 1.29 శాఖ మంత్రి అనుకూలంగా సమాధానం చెప్పారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీల వారీగా చూసుకుంటే కాంగ్రెస్ పార్టీకి 50.65 శాతం, గులాబీ పార్టీకి 32.46%, బీజేపీ కి 11.99 శాతం, హెచ్ వై సీ కి 1.03 శాతం, ఇతరులు 1.8%, నోటాకు 2.8 శాతం మంది అనుకూలంగా సమాధానం చెప్పారు..మొత్తంగా ఈ సర్వేలో కేసీఆర్ పరిపాలన కాలంలో సంక్షేమం, అభివృద్ధి పై ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. ఇదే క్రమంలో మాగంటి సునీత పై సానుభూతి ఉన్నప్పటికీ.. ఎందుకనో ప్రజలు ఓటు వేయడానికి నిరాకరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కాలంలో ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికీ.. నవీన్ యాదవ్ గతంలో పోటీ చేసి రెండుసార్లు ఓడిపోయిన నేపథ్యంలో సానుభూతి, సామాజిక సేవా కార్యక్రమాల వల్ల ఆయనను ప్రజలు ఆమోదిస్తున్నారు. ఆయన ఈ నియోజకవర్గంలో కులాలతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమయ్యారు. అనేక కార్యక్రమాలు చేపట్టారు.. వాస్తవానికి నవీన్ యాదవ్ కాకుండా మరొకరు గనుక పోటీలో ఉండి ఉంటే కచ్చితంగా కాంగ్రెస్ ఓడిపోయేదని.. కేవలం ఆయన వ్యక్తిగత చరిష్మా వల్ల మాత్రమే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్లేషకులు అంటున్నారు. స్థూలంగా నవీన్ యాదవ్ ఈ నియోజకవర్గంలో 30 నుంచి 36,000 వరకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించే అవకాశాలున్నట్టు ఆర్ఆర్ పొలిటికల్ సర్వేస్ సంస్థ సర్వేలో తేలింది.

# మడాక్ ఫిల్మ్స్ థామా

## రొటీన్‌కు భిన్నంగా సాగిన మూవీ

'స్త్రీ', 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' లాంటి విజయవంతమైన చిత్రాలతో తనకంటూ ఓ ప్రత్యేక హారర్ యూనివర్స్‌ను సృష్టించుకుంది ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిల్మ్స్. ఇప్పుడీ హారర్ యూనివర్స్‌లోకి రష్మిక – ఆయుష్మాన్ ఖురానాలను తీసుకొచ్చి 'థామా సినిమాను తీర్చిదిద్దింది. అలోక్ గోయల్ (ఆయుష్మాన్ ఖురానా) ఓ జర్నలిస్ట్. ఒకరోజు మిత్రులతో కలిసి ఓ పర్వత ప్రాంతానికి న్యూస్ కవరేజ్‌కి వెళ్తాడు. అక్కడ అతనిపై ఓ ఎలుగుబంటి దాడి చేయగా.. తడ్కా (రష్మిక) తనని కాపాడుతుంది. ఆమె బేతాళ జాతికి చెందిన యువతి. మనుషుల రక్తాన్ని తాగే అలవాటున్న వాళ్లకు.. ఎన్నో అతీత శక్తులుంటాయి. ఈ జాతికి నాయకుడు థామాగా పిలిచే యక్షాసన్ (నవాజుద్దీన్ సిద్ధిఖీ). అతను చేసిన ఓ తప్పు కారణంగా బేతాళ జాతి అతడిని ఎన్నో దశాబ్దాలుగా ఓ గుహలో బందీగా ఉంచుతుంది. అలాంటి బేతాళ సామ్రాజ్యంలోకి అలోక్ వచ్చాడని తెలిసి.. ఆ జాతి వాళ్లు అతడిని శిక్షించే ప్రయత్నం చేయగా.. తడ్కా తప్పిస్తుంది. ఈ క్రమంలోనే అతనిపై ప్రేమతో తన జాతిని విడిచి జనజీవనంలోకి వస్తుంది. మరి ఆ తర్వాత వీళ్ల ప్రేమ ప్రయాణం ఎన్ని మలుపులు సాగింది? అలోక్‌కు తడ్కా ఓ బేతాళిని అని ఎప్పుడు తెలిసింది? ఆమె బేతాళ జాతి పుట్టుక వెనకున్న కారణమేంటి? ఏ తప్పు చేయడం వల్ల యక్షాసన్ దశాబ్దాలుగా గుహలో బందీగా ఉండాల్సి వచ్చింది? తను బయటకి వచ్చాక ఏం జరిగింది? ఈ కథకు 'భేడియా', 'ముంజ్యా', 'స్త్రీ 2' చిత్రాలతో ఉన్న లింకేంటి? అన్నది మిగిలిన కథ. మన జానపదాల్లో ఎన్నో బేతాళ కథలున్నాయి. కాకపోతే ఆ జాతి నేపథ్యమేంటి? అదెలా ఆవిర్భవించింది? అన్నది ఎవరికీ పెద్దగా తెలిసి ఉండకపోవచ్చు. ఈ పాయింట్‌ను ఆధారం చేసుకునే ఓ ఫిక్షనల్ హారర్ ఫాంటసీ కథను సిద్ధం చేసుకుంది ఈ చిత్ర బృందం. అయితే ఇది హారర్ జానర్‌లో సాగే చిత్రమైనా దీంట్లో భయం కన్నా ప్రేమకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. ఆద్యంతం ఓ విభిన్నమైన ప్రేమకథను చూస్తున్న అనుభూతినే పంచుతుంది. దేశంపై దండెత్తడానికి వచ్చిన అలెగ్జాండర్‌ను బేతాళ నాయకుడు యక్షాసన్ అంతమొందించే హారర్ సీక్వెన్స్‌తో సినిమాని ఆరంభించిన తీరు ఆసక్తికరంగా ఉంటుంది. ఆ వెంటనే హీరో పరిచయ సన్నివేశాలతో కథను వర్తమానంలోకి తీసుకొచ్చాడు దర్శకుడు. ఎలుగుబంటి దాడి నుంచి హీరోను కాపాడే ఎపిసోడ్‌తో రష్మిక పాత్రని కథలోకి తీసుకొచ్చిన తీరు.. ఆ తర్వాత వాళ్లిద్దరికీ మధ్య చిగురించే ప్రేమకథ రొటీన్ రొమాంటిక్ లవ్‌ట్రాక్‌లాగే అనిపిస్తాయి. హీరోని బేతాళ జాతి బందీ చేయడం.. వాళ్లు అతన్ని యక్షాసన్‌కు ఆహారంలా గుహలోకి పంపడం.. అక్కడ తనకెదురయ్యే అనుభవాలు ఉత్సుకతరేకెత్తిస్తాయి. నాయకా నాయికలిద్దరూ అక్కడి నుంచి తప్పించుకుని జనజీవనంలోకి వచ్చినప్పటి నుంచి కథలో నవ్వులు మొదలవుతాయి. ముఖ్యంగా తడ్కా బేతాళిని అని.. రక్తం తాగుతుందని తెలిశాక.. ఆ విషయం ఇంట్లో వాళ్లకు తెలియకుండా దాచి పెట్టేందుకు హీరో పడే తిప్పలు ఫన్నీగా ఉంటాయి. ఇక రౌడీలకు బుద్ధి చెప్పే క్రమంలో బేతాళినిగా రష్మిక విజృంభించే తీరు.. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిరేకెత్తించేలా చేస్తాయి. ఓవైపు హీరో కూడా బేతాళుడిగా మారడం.. మరోవైపు అతన్ని పట్టుకునేందుకు బేతాళ జాతి వ్యక్తులు రంగంలోకి దిగడం.. మరోవైపు రష్మిక చేసిన ఓ తప్పు వల్ల గుహలో బందీగా ఉన్న యక్షాసన్ బయటకు రావడం కథలో సంఘర్షణని రెట్టింపు చేస్తాయి. ఇక ఈ కథలోకి భేడియాగా వరుణ్ పాత్రను తీసుకొచ్చిన తీరు.. ఆ పాత్రకు హీరోకి మధ్య ముడిపెట్టిన వైరం థ్రిల్ పెంచేలా ఉంటాయి. ఈక్రమంలోనే తను దేవీ అనుగ్రహంతో థామాగా మారడం కాస్త సినిమాటిక్‌గా ఉంటాయి. మొత్తంగా కథ గమ్మత్తుగా మొదలై గమ్మత్తుగా ముగియడం విశేషం. రష్మక, ఆయుష్మాన్ ఖురానాలు పోటీపడి నటించారు.






# శృతి మించుతున్న సోషల్ మీడియా

## హీరోయిన్ల పెళ్లిళ్లపై అసత్య ప్రచారాలు

సోషల్ మీడియ ఆప్రచారంతో ఒక్కోసారి సినీతారల జీవితాలు ప్రమాదంలో పడుతుంటాయి. ముఖ్యంగా పెళ్లి విషయంలో ఇది ఎతంగానో వారి వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. ఇదేదీ పట్టించుకోకుండా విమర్శకులకు దీనిని ఎంజాయ్ చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల తీరు కారణంగా ఇప్పుడు హీరోయిన్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సత్యమిది. ప్రజలను ఎక్కువగా ఆకర్షించేవి సినిమాలు, రాజకీయాలు. సామాజిక మాధ్యమాల వేదికగా వీటిపై చర్చకు అడ్డూ, అదుపు ఉండదు. చాలావరకూ సినిమా హీరోలు, హీరోయిన్లు వీటి గురించి పెద్దగా పట్టించుకోరు. ఎవరి సినిమాల్లో వాళ్లు బిజీగా ఉంటే, జనాలు మాత్రం వాళ్ల పెళ్లిళ్లు, హనీమూన్‌లు, వారి బిడ్డల నామకరణాలతో ఊపిరి సలపని అప్‌డేట్స్‌తో బిజీగా ఉంటున్నారు. ఓ రకంగా తమ సరదా తీర్చుకోవడం తప్ప నిజానిజాలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. గత కొన్నేళ్లుగా ఇవీ శ్రుతి మించిపోతున్నాయి. అందుకే పలువురు తారలు గట్టిగానే బదులిస్తున్నారు. పెళ్లికాని అగ్ర కథానాయికల్లో త్రిష ఒకరు. దీంతో త్రిష పెళ్లి ఎప్పుడూ హాట్ టాపికే. ఈ క్రమంలో ఇటీవల ఆమె పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో త్రిష కాస్త ఘాటుగానే స్పందించారు. 'నాకోసం నా జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను నేను ప్రేమిస్తా. హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా' అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఇక పెళ్లయిన హీరోయిన్ గురించి అయితే, ఆమె గర్భిణి అంటూ పోస్టులు పెట్టి, నానా హంగామా సృష్టిస్తుంటారు. ఇలాంటి వ్యాఖ్యలే మరోసారి ఆమె చెవిన పడటంతో సోనాక్షి తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 16నెలలకు పైగా గర్భిణిగా ఉండటం వరల్డ్ రికార్డు ఉదర భాగంపై చెయ్యి వేసి ఫొటో దిగినందుకు ఇలాంటి వదంతులు సృష్టించారు. వాటికి మా సమాధానం ఇదే' అంటూ ఈ ఫొటోను పంచుకున్నారు. తెలుగు హీరోయిన్ అంజలిది అదే పరిస్థితి. 'నాకు తెలియకుండానే ఇప్పటికి నాలుగుసార్లు పెళ్లి చేశారు. ఇప్పుడు ఐదోసారి చేస్తున్నారు. నేను కూడా సోషల్ మీడియాలో దీని గురించి విన్నాను. నేను పెళ్లి చేసుకొని వేరే ఇంట్లో ఉంటున్నట్లు రాశారు. వాళ్లకు తెలియని విషమేమిటంటే నేను అవుట్ డోర్ షూటింగ్స్‌లోనే ఎక్కువగా ఉంటున్నా. ఆ వార్తకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. అది ఫేక్ న్యూస్. పెళ్ళైతే చేసుకుంటా.. కానీ ఇప్పుడు కాదు. దానికి కొంచెం టైమ్ ఉంది' అంటూ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇదే పరిస్థితి మృణాళ్ ఠాకూర్ ఎదుర్కొన్నట్లు తెలిపింది. 'నా స్నేహితులు, స్టైలిస్ట్ డిజైనర్లు, బంధువులు వరుసగా ఫోన్‌కాల్స్ చేసి తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుంటున్నావా? అని అడుగుతున్నారు. ఆ అబ్బాయి ఎవరో నాకూ తెలుసుకోవాలని ఉంది. ఈ ఫన్నీ రూమర్ గురించి ఏం మాట్లాడాలో కూడా తెలియట్లేదు. త్వరలోనే పెళ్లవుతుంది. అయితే.. వరుడిని మీరే వెతికిపెట్టి నాకు చెప్పండి. కల్యాణ వేదిక, ఆ లొకేషన్ వివరాలు కూడా పంపండి. సరేనా? అని వ్యంగ్యంగా సమాధానమిచ్చారు. ఇక ఈ జాబితాలో తమన్నా, శ్రుతిహాసన్, అనుపమ పరమేశ్వరన్, సాయిపల్లవి చాలామంది హీరోయిన్స్ ఉన్నారు. 'మాకు పెళ్లి కుదిరితే, మేమే చెబుతాం' అంటూ వాళ్లు మొత్తుకున్న సందర్భాలెన్నో. తెలుగు అగ్ర కథానాయకుడు ప్రభాస్, కథానాయిక అనుష్కలకు అయితే, సోషల్‌మీడియా ఎన్నిసార్లు పెళ్లి చేసిందో లెక్కేలేదు.

# మళ్లీ అవకాశాలు అంగీకరిస్తున్నా

## నటి రేణూదేశాయ్ వెల్లడి

ఒకప్పుడు కథానాయికగా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల తర్వాత రవితేజ 'టైగర్ నాగేశ్వరరావు'లో కనిపించిన సంగతి తెలిసిందే. సంఘ సంస్కర్త హేమలతా లవణం పాత్రని పోషించారు. అయితే, ఆ సినిమా సమయంలో తనపై కొన్ని విమర్శలు వచ్చాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆ ట్రోల్ చేసినవారు ఎవరూ తర్వాత తనకు క్షమాపణలు చెప్పలేదన్నారు. 'నేను 'టైగర్ నాగేశ్వరరావు' చేసిన సమయంలో నాపై విమర్శలు వచ్చాయి. కమ్‌బ్యాక్ ఇచ్చింది.. ఇక ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఎలాంటి సినిమాల్లోనైనా నటిస్తుందని రాశారు. ఇప్పుడు ఆ సినిమా వచ్చి రెండేళ్లు అవుతోంది. ఇప్పటివరకూ నేను మళ్లీ స్క్రీన్‌పై కనిపించలేదు. ఏ సినిమాకు సైన్ చేయలేదు. నేను సినిమాలు అంగీకరించలేదని నా గురించి అలా మాట్లాడిన వాళ్లు ఇప్పుడు వచ్చి క్షమాపణలు చెప్పరు. మాట్లాడేవారు ఎలాగైనా మాట్లాడతారంతే. నాకు నటన అంటే చాలా ఇష్టం. కానీ, అదే నా లక్ష్యం కాదు. 15 ఏళ్ల వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. నేను డబ్బుకు ప్రాధాన్యం ఇచ్చే మనిషిలా కనిపిస్తాను. డబ్బును జాగ్రత్తగా ఖర్చు చేస్తాను.. కానీ, దానికి ప్రాధాన్యం ఇవ్వను. ఒకవేళ నేను అప్పటినుంచి ఇప్పటి వరకూ సినిమాలు చేస్తూ ఉన్నట్లైతే ఇప్పటికి చాలా మంచి పేరు వచ్చేదని రేణు చెప్పారు. తనకు ఇప్పుడు గొప్ప పాత్రలు వస్తున్నాయన్నారు. మహిళా ప్రాధాన్యం ఉన్న చిత్రాల్లో ఛాన్స్‌లు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అత్తగారి పాత్రకు ఓకే చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఆ సినిమా ప్రారంభం కానుందన్నారు. అత్తాకోడళ్లకు సంబంధించిన కామెడీ చిత్రంగా అది రానున్నట్లు వెల్లడించారు. తనకు ఆధ్యాత్మిక మార్గం అంటే ఇష్టమని.. భవిష్యత్తులో సన్యాసం తీసుకునే అవకాశం ఉందని రేణూ దేశాయ్ చెప్పారు.



# రాజ్ నిడుమోరుతో సమంత దీపావళి

నటి సమంత, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు డేటింగ్‌లో ఉన్నట్లు కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ వార్తలకు మరింత ప్రాధాన్యం చేకూర్చేలా తాజాగా రాజ్‌తో కలిసి సమంత దీపావళిని సెలబ్రేట్ చేసుకున్నారు. రాజ్ నిడిమోరు కుటుంబంతో కలిసి ఆమె దిగిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. బాణసంచా కాలుస్తోన్న ఫొటోలను షేర్ చేసిన సామ్.. 'నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అని క్యాప్షన్ పెట్టారు. తరచూ వీరిద్దరూ కలిసి కనిపిస్తుండడంతో ఆ ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి. రాజ్–డీకే సంయుక్తంగా తెరకెక్కించిన 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2', 'సిటడెల్: హనీ బన్నీ'లో సమంత నటించారు. ఆ సమయంలోనే రాజ్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వస్తున్నప్పటికీ.. అధికారికంగా ఎక్కడా స్పందించలేదు. ఇక సినిమాల విషయానికొస్తే.. ఎన్నో రోజులుగా ఆమె అభిమానులు ఎదురుచూస్తోన్న 'మా ఇంటి బంగారం' త్వరలోనే ప్రారంభం కానుంది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. దీనితో పాటు 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' ప్రాజెక్టులో సమంత ప్రస్తుతం నటిస్తున్నారు.



# నవీన్ పోలిశెట్టి...

## అనగనగా ఒక రాజు


జాతిరత్నాలు తరువాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో వచ్చాడు. ఇక ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇక దాని తరువాత నవీన్ నటిస్తున్న చిత్రం అనగనగా ఒక రాజు. కొన్ని కారణాల వలన ఆగుతూ వచ్చింది. మారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నాడు. మొదట ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుంది అని చెప్పారు. ఆ తరువాత ఆమె ప్లేస్ ను మీనాక్షీ చౌదరి రీప్లేస్ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, వీడియోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక నవీన్ తన సినిమాకు ఏ రేంజ్ లో ప్రమోషన్స్ చేస్తుందో అన్న విషయం అందరికీ తెల్సిందే. ముఖ్యంగా అనగనగా ఒక రాజు సినిమా ప్రమోషన్స్ భాద్యత మొత్తం నవీన్ తన భుజాల మీద వేసుకున్నాడు. ప్రతి పండగకు అందరూ తమ సినిమావైపు తిరిగి చూసేలా ప్రమోషన్స్ చేస్తాడు. మొన్న దసరాకు ప్లలెటూరు వెళ్ళి అక్కడున్నవారితో సినిమా గురించి మాట్లాడి దసరా శుభాకాంక్షలు చెప్పించాడు. ఇప్పుడు దీపావళీకి కూడా మరో కొత్త కాన్సెప్ట్ తో వచ్చేశాడు. దీపావళీ టపాకాయలు అమ్ముతూ తన సినిమా గురించి చెప్పుకొచ్చాడు. అనగనగా ఒక రాజు ఫుల్ ఎంటర్ టైన్మెంట్. దీపావళీ నుంచి సంక్రాంతి వరకు ఇది పేలుతూనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. అంతేకాకుండా అనగనగా ఒక రాజు నుంచి మొదటి సాంగ్ ను త్వరలోనే రిలీజ్ కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. ఇక ఈ ప్రమోషన్స్ చూసి .. నిజంగా నవీన్ జాతిరత్నం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో రాజుగారు ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.




# సుజీత్ -దానయ్యల మధ్య విభేదాలు

## పోస్ట్‌తో ఫుల్‌స్టాప్ పెట్టిన సుజీత్

బాక్సాఫీసు వద్ద సందడి చేసిన 'ఓజీ' సినిమా ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 23 నుంచి స్ట్రీమింగ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. దర్శకుడు సుజీత్ సోషల్ మీడియాలో మంగళవారం పోస్టు చేసిన ఓ నోట్ వైరల్‌గా మారింది. 'ఓజీ' విషయంలో తనను నమ్మి, ఎంతగానో సపోర్ట్ చేశారంటూ నిర్మాత డీవీవీ దానయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.




ఓజీ' గురించి చాలామంది ఏదేదో మాట్లాడుతున్నారు. కానీ, సినిమాని ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకూ ఏం అవసరమనేది కొందరు మాత్రమే అర్థం చేసుకుంటారు. నా నిర్మాత, టీమ్ ఇచ్చిన మద్దతు గురించి మాటల్లో చెప్పలేనని పేర్కొన్నారు. సుజీత్ సడెన్‌గా ఈ పోస్టు పెట్టడంపై నెట్టింట చర్చ జరుగుతోంది. నిర్మాత దానయ్య, సుజీత్‌కు నిర్మాణ పరంగా విభేదాలు తలెత్తాయని ఇటీవల రూమర్స్ వచ్చాయి. దానిపైనే ఆయన ఇలా రియాక్ట్ అయి ఉంటారని కొందరు అభిప్రాయపడుతున్నారు. 'ఓజీ' చిత్రీకరణ దశలోనే.. నాని హీరోగా సుజీత్ ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ఓజీ' ప్రొడక్షన్ హౌస్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపైనే దాన్ని రూపొందిస్తున్నట్టు తెలిపారు. కానీ, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కొన్ని రోజుల క్రితం లాంఛనంగా ప్రారంభమైంది. దీంతో, దానయ్య– సుజీత్‌ల మధ్య దూరం ఏర్పడిందంటూ వార్తలొచ్చాయి.

## మహిళా సాధికారతకు చంద్రబాబ కృషి

**- శక్తి యాప్‌తో మహిళల భద్రతకు పెద్దపీట**

**- పోలీస్ అమరవీరుల సంస్మరణలో హోంమంత్రి అనిత**



**అమరావతి,అక్టోబర్21( వెలుతురు):**
మహిళా సాధికారత, రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అందులో భాగంగా శక్తి యాప్‌ను తీసుకు వచ్చామన్నారు. మంగళవారం పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ అమర వీరులకు హోం మంత్రి అనిత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ సమర్థవంతంగా పని చేస్తుందన్నారు. ఆపరేషన్ సేఫ్ పేరిట విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు చర్యలు చేపట్టామన్నారు. సైబర్ స్టేషన్ల ఏర్పాటు.. సీసీ కెమెరాలు, డ్రోన్లు సైతం ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్ర ప్రజల భద్రత కోసం సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న చర్యలపై హోమ్ మంత్రి అనిత ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు పోలీస్ అమరవీరులకు సీఎం చంద్రబాబు నాయుడు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతోపాటు పలువురు పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## భీమవరం డీఎస్పీ జయసూర్యపై నివేదిక

**- తరచూ సివిల్ వివాదాల్లో తలదూర్చడంపై ఆగ్రహం**

**- ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిని డిప్యూటి సిఎం పవన్**



**అమరావతి,అక్టోబర్ 21( వెలుతురు):**
భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారాలపై పశ్చిమ గోదావరి ఎస్పీతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్చించారు. సివిల్ తగాదాల్లో తలదూరుస్తున్న డిఎస్పీపై నివేదిక ఇవ్వాలని ఎస్పీని ఆదేశించారు. డీఎస్పీ జయసూర్యపై పవన్ కళ్యాణ్‌కు తరచూ ఫిర్యాదులు వెళ్లాయి. పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాలలో జయసూర్య జోక్యం చేసుకొంటున్నారని, కొందరి పక్షం వహిస్తూ కూటమి నేతల పేరు వాడుతున్నట్లు పవన్‌కు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అంశంపై వెంటనే చర్యలు ఉపక్రమించారు పవన్. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో దీనిపై ఫోన్‌లో చర్చించారు. డీఎస్పీకి సంబంధించిన వ్యవహారంపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల విషయాన్ని ప్రస్తావించి అతడి వ్యవహారశైలిపై నివేదిక పంపించాలని ఎస్పీకి పవన్ ఆదేశాలు జారీ చేశారు.అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధికారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి ఉపముఖ్యమంత్రి సూచించారు. ఇలాంటి వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీకి పవన్ కళ్యాణ్ ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

## పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

**- అమరవీరుల సంస్మరణలో సిపి శంఖబ్రత బాగ్చి**



**విశాఖపట్నం,అక్టోబర్ 21( వెలుతురు):**
పోలీసులు లేని సమాజాన్ని మనం ఊహించలేమని విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చిచెప్పుకొచ్చారు.విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరులకు జిల్లా కలెక్టర్, సీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మరణింఇన వారికి నివాళిగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటూ వస్తున్నామని గుర్తుచేశారు. సమాజం సురక్షితంగా ఉంది అంటే పోలీసుల కృషి కారణమన్నారు. విపత్తు నిర్వహణ, ఎన్నికల విధి నిర్వహణతో పలు సందర్భాలలో పోలీసులు విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో పోలీసుల పని తీరును తప్పక కొనియాడాలన్నారు. విశాఖనగరంలోని బీచ్‌రోడ్డులో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చి, ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. 2025వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. పోలీసుల మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం విశాఖ పోలీసులకు ప్రతి ఏటా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని సీపీ శంఖబ్రత బాగ్చిపేర్కొన్నారు.

# గూగుల్ రాకతో విశాఖకు మహర్దశ

**- జగన్‌కు గూగుల్ రావడం ఇష్టం లేదు**

**- బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్**



**విశాఖపట్నం,అక్టోబర్ 21( వెలుతురు):**
గూగుల్ ఎఐ డేటా సెంటర్ ఏర్పాటుతో ప్రపంచం మొత్తం మాట్లాడుకు నే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారనుందని బిజెపి అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్ అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ఇవాళ విశాఖపట్నంలో ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవ్ పలు కామెంట్స్ చేశారు. ప్రపంచం మొత్తం మాట్లాడుకునే ప్రత్యేక ప్రదేశంగా విశాఖ మారిందన్న మాధవ్.. విశాఖ గ్లోబల్ కేపిటల్‌గా మారబోతుందని చెప్పారు. గూగుల్ ఎఐ హబ్ విశాఖకు రావడం గొప్ప పరిణామమని చెప్పిన మాధవ్.. ప్రతిపక్షాలు ప్రగతిని ఓర్వలేక మాట్లాడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాధవ్ విమర్శించారు. ప్రియాంక్ ఖర్గే.. స్కెవింజింగ్, పెరసైట్ పదాలు ఉపయోగించడం దారుణమని మాధవ్ అన్నారు. వైసీపీ విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును స్వాగతించడం లేదన్నారు. జగన్మోహన్ రెడ్డికి విశాఖకు గూగుల్ పెట్టుబడులు రావడం ఇష్టంలేదనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'గూగుల్‌ను స్వాగతిస్తూ జగన్ కనీసం ఒక్క ట్వీట్ కూడా చేయలేదు. గూగుల్ ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తుంటే వైసీపీ ఎందుకు స్వాగతించడం లేదో సమాధానం చెప్పాలి. ప్రపంచంలో దిగ్గజ సంస్థలకు 40 శాతం సర్వీస్ ప్రొవైడర్లుగా తెలుగువారు ఉన్నారు. విశాఖ కేంద్రంగా యువతకు మంచి అవకాశాలు రాబోతున్నాయి. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నాయి. సెమి కండక్టర్స్ కు ఏపి కేపిటల్ గా మారబోతుంది. గూగుల్.. అమెరికా వెలుపల పెద్ద మొత్తంలో విశాఖలోనే పెట్టుబడులు పెడుతోంది. విశాఖలో 1.3 లక్షల కోట్లతో గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేస్తుంది. విశాఖలో నూతన శకం ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే సీపీ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నాము.' అని మాధవ్ చెప్పారు.

# నేటినుంచి చంద్రబాబు దుబాయ్ పర్యటన

**- మూడ్రోజులపాటు పారిశ్రామికవేత్తలతో భేటీ**

**- విశాఖ సిఐఐ సదస్సుకు స్వయంగా ఆహ్వానం**



**అమరావతి,అక్టోబర్ 21( వెలుతురు):**
నేటినుంచి మూడు రోజుల పాటు యూఏఈలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. పెట్టుబడుల సాధన కోసం యూఏఈలో ముఖ్యమంత్రి బృందం పర్యటన చేపట్టనుంది. వచ్చే నెల 14-15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు వివిధ సంస్థల ప్రతినిధులను చంద్రబాబు స్వయంగా ఆహ్వానించనున్నారు. మూడు రోజుల పర్యటన కోసం బుధవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి సీఎం చంద్రబాబు దుబాయ్ వెళ్లనున్నారు. 3 రోజుల్లో వివిధ అంతర్జాతీయ సంస్థల యాజమాన్యాలు, ప్రతినిధులతో వన్ టు వన్ మీటింగులకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. పారిశ్రామికవేత్తలతో పాటు యూఏఈకి చెందిన ప్రభుత్వ ప్రతినిధులతోనూ భేటీ కానున్నారు. రేపు దుబాయ్‌లో సిఐఐ రోడ్ షో కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొనున్నారు. దుబాయ్‌లో మూడవ రోజు ఎపి ఎన్÷-ఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొనున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా 22వ తేదీ ఐదు కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ కానున్నారు. శోభా గ్రూప్, షరాఫ్ డీజీ, ట్రాన్స్ వరల్డ్ గ్రూప్, లూధా గ్రూప్, దుబాయ్ ఫ్యూచర్ ఫౌండేషన్ సంస్థలకు చెందిన ప్రతినిధులతో రేపు సీఎం చంద్రబాబు సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రియల్, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్, వేర్ హౌసింగ్ సదుపాయాలు, పోర్టులు-షిప్ మేనేజ్మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులపై ఆయా సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు చర్చించనున్నారు. అంతేకాకుండా, పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పలు ప్రాంతాలను సందర్శించనుంది. చంద్రబాబుతో పాటు దుబాయ్ పర్యటనలో మంత్రులు టిజి భరత్, బిసి జనార్థన్ రెడ్డి, సీఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, ఇండస్ట్రీస్ సెక్రటరీ యువరాజ్, ఏపీ ఇడీబీ సీఈఓ సాయికాంత్ వర్మ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ ధాత్రి రెడ్డి పాల్గొనున్నారు. నవంబర్‌లో నిర్వహించే విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం.. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునేందుకు ఇప్పటికే సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో సీఎం చంద్రబాబు, నారా లోకేష్ రోడ్ షోలు నిర్వహించారు.


# పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం

**విజయవాడ, అక్టోబరు 21, ( వెలుతురు)**
జనసేన అధినేత పవన్ కల్యాణ్ పదిహేనేళ్ల నినాదం వెనక చాలా వ్యూహం ఉందంటున్నారు. పవన్ కల్యాణ్ పదే పదే పదిహేనేళ్ల పాటు కూటమి కలసి ఉంటుందని చెబుతూ వస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ పెట్టే షరతులు కూడా మారతాయంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే పవన్ కల్యాణ్ గౌరవంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో తనతో పాటు తన కుటుంబ సభ్యులను ఇబ్బందిపెట్టే విధంగా మాట్లాడినా మిత్రధర్మం కోసం పవన్ కల్యాణ్ సహిస్తూ కూటమి విచ్ఛిన్నం కాకపోవడానికి తానే కారణమని గట్టిగా చెప్పదలచుకున్నారు. ఇప్పటి వరకూ మిత్రపక్షాల్లో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే జనసేన పై కొంత నోరు జారారుఅదేసమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం చాలా వరకూ సంయమనం పాటిస్తూ వస్తున్నారు. అందుకు దూరాలోచన కారణమన్నది రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చ. మొన్నటి ఎన్నికల్లో హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ తో విజయం సాధించిన ఉప ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు. కీలకమైన పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖ వంటివాటిని ఏరికోరి తీసుకున్నారు. అంతేకాదు కొన్ని విషయాల్లో ప్రభుత్వ నిర్ణయాలను కూడా మంత్రి మండలి సమావేశాల్లో ప్రశ్నిస్తున్నారు. గతంలో అమరావతి రాజధాని రైతుల నుంచి అదనపు భూముల విషయంలో అభ్యంతరాలు తెలపడంతో పాటు ఇటీవల లూలూ సంస్థ పెట్టిన షరతులను కూడా ప్రశ్నించి తాను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తానని సిగ్నల్స్ అధికార టీడీపీకి ఇవ్వగలిగారు. మరోవైపు 2024 ఎన్నికల వరకూ ఆయన ఎమ్మెల్యేగా కూడా ఎన్నిక కాలేదు. దీంతో అనుభవం లేకపోవడంతో సీట్ల పంపకంలో గాని, చివరకు మంత్రి పదవుల విషయంలోగాని ఒకింత రాజీ పడ్డారు. తాను తక్కువ సంఖ్యలో సీట్లు తీసుకున్నానని ఆయనకు తెలుసు. జనసైనికులకే కాదు తన అభిమానులకు కూడా అది నచ్చదని తెలిసినా చంద్రబాబు అనుభవానికి పెద్దపీట వేయాలని సహకరించారు. ఇకపై అలా ఉండదంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిగా ఎటూ వచ్చే ఎన్నికల నాటికి ఐదేళ్ల అనుభవం ఉంటుంది. అందుకే వచ్చే ఎన్నికల్లో షరతులు ఉంటాయన్నది జనసైనికుల నుంచి వినిపిస్తున్నమాట. అలాగే సీట్ల విషయంలోనూ రాజీ ఉండదన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచి వ్యక్తమవుతుంది. తనకు కూటమి కలసి ఉండటం ఎంత అవసరమో టీడీపీకి అంతకంటే ఎక్కువ అవసరం కావడంతో ఈరోజు షరతులు వర్తిస్తాయని జనసైనికులు బాహాటంగానే చెబుతున్నారు.



## ఎమ్మెల్యేను బెదిరించి కోటి రూపాయలు

**గుంటూరు, అక్టోబరు 21, ( వెలుతురు)**
దేశవ్యాప్తంగా రోజురోజుకూ డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులనే కాదు.. ప్రజాప్రతినిధులను కూడా కేటుగాళ్లు బురిడీ కొట్టిస్తున్నారు. తాజాగా.. ఏపీలోని ఓ ఎమ్మెల్యేను బెదిరించి అతని నుంచి కేటుగాళ్లు కోటి రూపాయలు కొట్టేశారు. అసలు విషయం తెలుసుకున్న సదరు ఎమ్మెల్యే.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి విచారణ చేస్తున్నారు.ఏపీకి చెందిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని నివాసంలో ఉండగా.. ఈ నెల 10వ తేదీన ఓ ఫోన్ కాల్ వచ్చింది. తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. ఎమ్మెల్యే బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన వివరాలపై




ప్రశ్నించాడు. ఆ తరువాత కొద్దిసేపటికి మరో నెంబర్ నుంచి వీడియో కాల్ వచ్చింది. యూనిఫాంలో ఉన్న ఆ వ్యక్తి ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు.ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీల కేసులో మీకు ప్రమేయం ఉంది.. మనీ లాండరింగ్ జరిగిందని పేర్కొంటూ.. ఒక ఉగ్రవాది ఖాతా నుంచి రూ.3కోట్లు మీ బ్యాంక్ ఖాతాకు బదిలీ అయ్యాయంటూ నకిలీ పత్రాలు, అరెస్టు వారెంట్లు చూపించి బెదిరించాడు. అంతేకాదు.. మీ బ్యాంక్ అకౌంట్లు పరిశీలించాలి.. అందుకు సహకరించాలి.. ఏ క్షణమైనా అరెస్టు చేస్తామంటూ భయపెట్టాడు. ఈ క్రమంలో పలు దఫాలుగా ఎమ్మెల్యే నుంచి రూ.1.07కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు.మళ్లీ కొద్దిగంటల తరువాత మరో రూ.60లక్షలు ఇవ్వాలి అంటూ డిమాండ్ చేశాడు. దీంతో మోసపోయినట్లుగా గుర్తించిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్.. వెంటనే హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ లో జరిగిన విషయాన్ని వివరించి ఫిర్యాదు చేశారు.రంగంలోకి దిగిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు విచారణ చేస్తున్నారు. హరియాణా, ఉత్తరప్రదేశ్ సైబర్ గ్యాంగ్ చేతివాటంగా పోలీసులు గుర్తించారు. సైబర్ కేటుగాళ్లకు బ్యాంకు ఖాతాలు ఇచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు అనుమానితులను పోలీసులు అరెస్టు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

## దక్షిణాఫ్రికాలో కామారెడ్డి వాసి అనుమానాస్పద మృతి



**కామారెడ్డి,అక్టోబర్21( వెలుతురు):**
దీపావళి రోజు దక్షిణాఫ్రికాలో తెలంగాణ వాసి మృతిచెందాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ (32) అనుమానాస్పదస్థితిలో మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. భిక్కనూర్‌కు చెందిన బత్తుల శ్రీనివాస్ కొన్నేళ్ల క్రితం ఉపాధి కోసం దక్షిణాఫ్రికాకు వలస వెళ్లాడు. అక్కడ బోరింగ్ డ్రిల్లర్, డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే సోమవారం నాడు చెట్టుకు వేలాడుతూ విగతజీవిగా ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో తెలంగాణలోని కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. తమ కొడుకు మృతిపై అనుమానాలు ఉన్నాయని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా, మృతునికి భార్య నవిత, కూతురు లాస్య, కొడుకు నిహాల్ ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్‌కు సలహాలు

**- ఈనెల 25 తో ముగియనున్న సర్వే**




**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):**
తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన 'తెలంగాణ రైజింగ్- 2047 ' సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ - 2047 ' సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున వెబ్‌సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా ఒక అధికార ప్రకటనలో తెలియ చేశారు.

## పోలీస్ క్రికెట్ టీమ్‌కు టైటిల్



**హైదరాబాద్,అక్టోబర్ 21( వెలుతురు):**
ఛామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎలైట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ట్రోఫీ ని పోలీస్ క్రికెట్ టీం గెలుపొందింది. అక్టోబర్ 9,10 తేదీల్లో ఉప్పల్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో టాలి వుడ్ టీం పై పోలీస్ క్రికెట్ టీం విజేతగా నిలిచింది. విన్నర్ టీమ్ కు లభించిన ఐదు లక్షలు, రన్నర్ టీమ్ కు లభించిన 3 లక్షల రూపాయల నగదు బహుమతిని పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని పోలీసు సంక్షేమ నిధికి అందచేస్తూ ఈ చెక్కును రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీవీ ఆనంద్ కు నేడు సచివాలయంలో నిర్వాహకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ క్రికెట్ టీమ్ సభ్యులతో పాటు, బీసీసీఐ, ప్రణవ గ్రూప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com